

శ్రీ చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీబగళాముఖి అమ్మవారు

ఆలయాలకు ఉత్సవ శోభ

● దసరా నవరాత్రుళ్లకు విస్తృత ఏర్పాట్లు

బాపట్ల, పిట్టలవానిపాలెం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆలయాలు దసరా ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానుండగా, అందుకు ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల వద్ద అమ్మవారి భారీ విద్యుత్ కటౌట్లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. విద్యుత్ దీపాలతో ప్రత్యేక పందిళ్లను కూడా ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించనున్నారు. అమ్మవారి ప్రత్యేక అలంకారాలను నిత్యం భక్తులు దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పిట్టలవానిపాలెం మండలం చందోలులో వేంచేసియున్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానంలో సోమవారం నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు శ్రీదేవిశరన్నవరాత్రుల మహోత్సవాలను అత్యంత వైభోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి విశేష అలంకరణలు, నీరాజన మంత్ర పుష్పాలతో పూజలు జరుగుతాయన్నారు. చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లిలోని శ్రీగంగాంబికాసమేత ఆనందీశ్వరస్వామి వారి దేవస్థానంలో 49వ శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని ఆలయ శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ తెలిపారు.

సూర్యఘర్ జాప్యం



ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్

విద్యుత్ బిల్లుల భారం నుంచి ఉపశమనం కలుగుతున్నా.. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా.. సూర్యఘర్ పథకంపై వినియోగదారుల్లో ఆసక్తి కానరావడంలేదు. సూర్యఘర్ పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. అయితే వినియోగదారులకు అవగాహన కల్పించి, సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సూర్యఘర్ పథకం గురించి ప్రత్యేకంగా తెలుసుకుని, దరఖాస్తు చేసుకున్న వినియోగదారులను సైతం నిరుత్సాహ పరిచేలా అధికారుల తీరు ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల పరిశీలన.. ఆమోదం.. సోలార్ యూనిట్ల ఏర్పాటులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుంది. దీంతో మిగిలిన వారు కూడా సూర్యఘర్ పథకం ఏర్పాటుకు ముందుకు రావడంలేదు. మొత్తంమీద అధికారుల తీరు సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేలా ఉండకపోగా, ఆసక్తితో ముందుకు వచ్చే వారిని సైతం నిరుత్సాహపరిచేలా ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● పథకంపై అధికారుల నిర్లక్ష్యం ● ఆసక్తి చూపని వినియోగదారులు ● రాయితీ ఇస్తున్నా ప్రజల్లో కానరాని స్పందన ● 1,16,174 దరఖాస్తులకు 5,909 యూనిట్ల ఏర్పాటు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

విద్యుత్ తయారీలో వాడే బొగ్గు వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని అదుపు చేయవచ్చని.. వినియోగదారులకు బిల్లుల భారం తగ్గేలా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సూర్యఘర్ యోజనను అమలు చేస్తున్నాయి. ఈ పథకం కింద సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున రాయితీ ప్రకటించింది. ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. సూర్యఘర్ పథకంతో విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని ప్రచారం చేస్తోంది. సూర్యఘర్ యోజన లక్ష్యాలు ఘనంగా ఉన్నా అమలు శూన్యంగా ఉంది. సోలార్ యూనిట్లను ఇళ్లపై ఏర్పాటు చేసుకునే దిశగా వినియోగదారులను చైతన్య పరచడానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి. విద్యుత్ సిబ్బంది వినియోగదారులను కలిసి మొబైల్‌లో పేరు నమోదు చేసి ఓటీపీ ఎంటర్ చేసి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో సూర్యఘర్‌పై ప్రజల నుంచి (మిగతా 6లో)

- పల్నాడు జిల్లాలో సూర్యఘర్‌కు 83,612 దరఖాస్తులు రాగా 83,518 దరఖాస్తులను విద్యుత్ శాఖ ఆమోదించింది. వీటి సామర్థ్యం 2,06,048 కిలోవాట్లుగా అంచనా వేసింది. 13,855 యూనిట్ల ఏర్పాటుకు ఏజన్సీలకు అనుమతి ఇవ్వగా ఇప్పటి వరకు 915 మాత్రమే ఏర్పాటు చేశారు.
- బాపట్ల జిల్లాలో 20,651 దరఖాస్తులకు 20,612 ఆమోదించారు. వీటి సామర్థ్యం 60,371 కిలోవాట్లుగా అంచనా వేశారు. ఏజన్సీలకు 6,719 యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వగా ఇప్పటివరకు 2,248 మాత్రమే ఏర్పాటు చేశారు.
- గుంటూరు జిల్లాలో 12,044 దరఖాస్తులను ఆమోదించగా వీటి సామర్థ్యం 37,113 కిలోవాట్లుగా నిర్ధారించారు. యూనిట్ల అమర్చేందుకు 5,519 అనుమతి ఇవ్వగా ఇప్పటికి 2,786 మాత్రమే ఏర్పాటు చేశారు.

సూర్యఘర్‌తో లబ్ధి..

ఉదాహరణకు వినియోగదారుడు 120 యూనిట్ల విద్యుత్ వాడితే సుమారు రూ.1,000 బిల్లు వస్తుంది. అదే సూర్యఘర్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే రూ.338 మాత్రమే బిల్లు వస్తుంది. ఈ ప్రకారం ఏడాదికి రూ.8 వేలు వరకు ఆదా అవుతుంది.వంద చదరపు అడుగుల స్థలంలో 120 యూనిట్లు ఉత్పత్తి చేసే కిలోవాట్ సామర్థ్యం ఉన్న సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు రూ.60 వేలు ఖర్చయితే 50 శాతాన్ని ప్రభుత్వం రాయితీగా ఇస్తోంది. మిగిలిన మొత్తం బ్యాంకుల నుంచి రుణంగా పొందొచ్చు. వినియోగం పోను మిగులు విద్యుత్ ద్వారా ఆదాయం పొందే అవకాశం కూడా వినియోగదారుడికి ప్రభుత్వం కల్పించింది.

రేషన్‌కూ.. ఏటీఎంలు

● పౌరసరఫరాల శాఖ కసరత్తు ● వేలిముద్ర ప్రామాణీకరణతో పంపిణీ

వేమూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరుకుల పంపిణీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు పౌరసరఫరాల శాఖ కసరత్తు చేస్తున్నది. దేశంలోనే ప్రప్రథమంగా ఒడిస్సా రాష్ట్రంలో ప్రారంభించిన రేషన్ ఏటీఎం యంత్రాల ద్వారా సరుకుల పంపిణీని చేపట్టేందుకు అడుగులు వేస్తోన్నది. పైలట్ ప్రాజెక్టుగా త్వరలో జిల్లాలోని కొన్ని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసి వాటి పనితీరు ఆధారంగా విస్తరించాలని భావిస్తోన్నది. ఈ రేషన్ ఏటీఎం నుంచి సరుకులు తీసుకోవాలంటే ఖచ్చితంగా కార్డులోని కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు యంత్రం వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేసి వేలిముద్రని ప్రామాణీకరణ చేయాల్సి ఉంటుంది. అప్పుడే యంత్రం నుంచి సరుకులు విడుదల అవుతాయి. అయితే ఇందుకోసం కాస్తంత విశాలమైన రేషన్ దుకా ణం ఉండాలి. అలానే బ్రాడ్‌బ్యాండ్ సదుపా యం వంటివి కలిగి ఉండాలి. డీలర్ ఆ యంత్రంలో సరుకులు అయిపోతూనే ఫిల్లింగ్ చేయాల్సి ఉంటుం ది. 25 అడుగుల పొడవు, 35 అడుగుల వెడల్పు ఉన్న రేషన్ దుకాణా లు అయితే ఈ యంత్రాల ఏర్పాటుకు సరిపోతాయి. పైలట్ ప్రాజెక్టుగా కొన్ని యంత్రాలు సమకూర్చుకుని ఎంపిక చేసిన షాపులలో ఏర్పాటు చేసి వాటి పనితీరుని పరీక్షించా లని ఆ శాఖ భావిస్తున్నది. ఇవి 24 గం టలు అందుబాటులో ఉండటం వల్ల కార్డు దారులు ఏ సమయంలోనైనా వెళ్లి సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

అక్రమాలకు చెక్ చెప్పేలా..

ప్రస్తుతం రేషన్ పంపిణీ నెలలో కొన్ని రోజుల పాటు మాత్రమే జరుగుతున్నది. అది కూడా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులను డీలర్లు పంపిణీ చేస్తున్నారు. కొన్ని షాపుల్లో స్టాకు త్వరితగతిన అయిపోతుండటంతో నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. దాంతో వేరే దుకాణానికి వెళితే మీ కార్డు ఇక్కడ కాదు అని తిప్పి పంపేస్తున్నారు. కొందరైతే ఈ-పోస్ యంత్రాలను కార్డుదారుల ఇళ్ల వద్దకే తీసుకెళ్లి వేలిముద్రలను ప్రామాణీకరణ చేసి సరుకుల బదులు నగదు చేతిలో పెట్టి వాటిని బ్లాక్ మార్కెటింగ్‌కు తరలిస్తున్నారు. రేషన్ ఏటీఎంల ద్వారా కొంతమేరకు అక్రమాలకు చెక్ పెట్టొచ్చని పౌరసరఫరాల శాఖ భావిస్తున్నది.



రేషన్ ఏటీఎం

ఎయిర్‌బెలూన్లు తెరుచుకున్నా..

తిరుపతికి చెందిన ముగ్గురు మృతి

కుక్కను తప్పించే యత్నంలో అదుపుతప్పిన కారు

కుమార్తె పిండ ప్రదానానికి పిఠాపురం వెళ్తుండగా ఘటన

మార్టూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఏటా కుమార్తెకు తిరుపతిలోనే కపిలేశ్వరం వద్ద శాంతి కార్యక్రమాలు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది మహాలయ అమావాస్యను పురస్కరించుకుని కాకినాడ జిల్లా పిఠాపురంలోని కోటిలింగాల క్షేత్రంలో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఆదివారం కారులో బయల్దేరిన వారి పాలిట ఓ కుక్క రూపంలో మృత్యువు ముంచుకు వచ్చింది. కారులో ఎయిర్‌బెలూన్లు తెరుచుకున్నా వారి ప్రాణాలను కాపాడలేదు. మార్టూరు మండలం, కోలలపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా ఇద్దరు దంపతులు గాయప డ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు.. తిరుపతికి చెందిన దామర్ల లక్ష్మయ్య(75) కుమార్తె గీత 15 ఏళ్ల క్రితం మృతి చెందారు. ఏటా ఆమెను స్మరించుకుంటూ తిరుపతిలోనే కపిలేశ్వరం వద్ద శాంతి కార్యక్రమాలు నిర్వహించేవారు. అయితే ఈ ఏడాది పిఠాపు రంలోని కోటిలింగాల క్షేత్రంలో శాంతి కార్యక్రమం నిర్వహిం చేందు కు భార్య వెంకటసుబ్బమ్మ(65), మనుమడు హేమంత్(25)తో పాటు కుమారుడు గణేష్, పద్మజ కారులో పిఠాపురం వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్టూరు మండలం కోలలపూడి వద్ద ఓ కుక్క అడ్డం రావడంతో కారు అదుపుతప్పి దూసుకువెళ్లి జాతీయ రహదారి అంచులో ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న హేమంత్‌తో పాటు లక్ష్మయ్య, వెంకటసుబ్బమ్మలు మృతి చెందారు. కారులో ఎయిర్ బెలూన్లు తెరుచుకున్నా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. గణేష్, పద్మజలకు గాయాలయ్యాయి. ప్ర మాదం విషయం తెలియగానే మృతుల బంధువులు చీరాల, వేటపాలెం, వినుకొండల నుంచి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలివచ్చారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను తిరుపతికి తరలించారు.



కారులో లక్ష్మయ్య, వెంకటసుబ్బమ్మ మృతదేహాలు



ప్రాణాలతో బయటపడిన దామర్ల గణేష్‌బాబు, పద్మజ దంపతులు



మొహమ్మద్ ముజీరుద్దీన్‌బేగ్

6

బాపట్ల శాస్త్రవేత్తకు అంతర్జాతీయ యంగ్ సైంటిస్ట్ అవార్డు

భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

● అధికారులకు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ సూచన

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరికలతో జిల్లాలోని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్‌రూమ్‌లు, టీవీ ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాలకు ఆస్తి, ప్రాణనష్టం కలగకుండా చూడాలన్నారు. ప్రజలు వాగులు, వంకలు, చెరువులు, కెనల్ వద్దకు వెళ్లకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎలాంటి నష్టం లేకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికారులంతా జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. కిందిస్థాయి సిబ్బంది ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నియోజకవర్గాలు, మండల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్నిశాఖల అధికారుల నుంచి వర్షాలు, వరదల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. రోడ్లకు సంబంధించి ఎక్కడైనా నష్టం వాటిల్లితే వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి విధులకు సిబ్బందిని నియమించాలని ఆర్డీవోను ఆదేశించారు. అంటువ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకోవాలని డీపీవోకు సూచించారు. ఆస్పత్రులు, పీహెచ్‌సీల్లో మందులతో పాటు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేయాలన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా బీచ్ ఫెస్టివల్

● ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సూర్యలంక సముద్రతీరంలో మూడు రోజులు జరిగే బీచ్ ఫెస్టివల్ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, అధికారులతో కలిసి తీరంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ ప్రచార ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌ఫెస్టివల్‌కు సంబంధించి విజయవాడ, విశాఖ, తిరుపతి, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. హరితా బీచ్ రిసార్ట్స్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.



బీచ్‌ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే వేగేశన

● బీచ్‌ఫెస్టివల్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. ఫెస్టివల్ నిర్వాహణకు విధులు కేటాయించిన అధికారులతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో డ్వామా పీడీ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీపీవో ప్రభాకరరావు, డీఆర్‌డీఏ పీడీ లవన్న, ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ జి.రామాంజనేయులు, పర్యాటకశాఖాధికారి నాగిరెడ్డి, టూరిజం అథారిటీ సీఎంసీవో పద్మారాణి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎస్ఈ ఈశ్వరయ్య, రవాణాశాఖాధికారి పరంధామరెడ్డి, తహసీల్దార్ షేక్.సలీమా, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

బీచ్ ఫెస్టివల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 27న విచ్చేయుచున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదివారం సమీక్షించారు. తీరంలో సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్, స్టాల్స్, ఎగ్జిబిషన్ స్థలాలను పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పార్కింగ్ ప్రదేశాలను కూడా సిద్ధంగా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు జి.నారాయణ, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సూర్యలంకరోడ్డులో రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్, సిబ్బంది

108 అంబులెన్స్, ద్విచక్ర వాహనం ఢీ
● ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

6

వెంటాడుతున్న 'అప్పు' ఒత్తిడి..

ఇంటర్ విద్యార్థినిపై ప్రేమ వేధింపులు
● యువకుడిపై పోక్సో కేసు నమోదు



పిండ ప్రదానాల జనంతో కిక్కిరిసిన పుష్కరఘాట్

కృష్ణమ్మ చెంతన కిటకిట

పిండ ప్రదానాలకు పోటెత్తిన జనం

అమరావతిలో మహాలయ అమావాస్య సందడి



వారసులతో పిండ ప్రదానాలు చేయిస్తున్న పురోహితులు

అమరావతి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆదివారం మహాలయ అమావాస్య. ఈ రోజున పిత్రు దేవతలకు పిండప్రదానం చేస్తే వారికి ముక్తి కలిగి ఆత్మశాంతిస్తుందని ప్రజల నమ్మకం. పోటెత్తిన జనంతో కృష్ణానదీ తీరం కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా జనం అమరావతి చేరుకుని అమరేశ్వరస్వామి ఆలయ సన్నిధిలోని కృష్ణానది పుష్కరఘాట్ వద్ద పిత్రుదేవతలకు పిండప్రదానం చేశారు. ఘాట్‌లో మెట్లు సగానికిపైగా నీటిలో మునిగి ఉండటంతో పిండ ప్రదానాలకు స్థలం చాలక నదీతీరం కిక్కిరిసిపోయింది. పురోహితులు, జంగందేవరలు కూడా పెద్దసంఖ్యలో తరలివచ్చి పిండ ప్రదాన పూజలు నిర్వహించారు. గతంలో ఏ ఉత్సవానికి లేనంతగా జనం తరలిరావడంతో అమరావతిలోని ప్రధాన సెంటర్ నుంచి ఆలయం వరకు వాహనాలతో ట్రాఫిక్ స్థంభించింది.

మా దైవం మీరే.. థ్యాంక్యూ సీఎం సార్..

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాచర్ల నియోజకవర్గ ప్రజలకు, తనకు దేవుడని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, పీ4 కార్యక్రమంలో భాగంగా శనివారం సీఎం చంద్రబాబునాయుడు మాచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి కుప్పంతో సమానంగా నిధులు కేటాయించి వరాల జల్లులు కురిపించారని ఎమ్మెల్యే జూలకంటి ఆదివారం సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో మాచర్ల నియోజకవర్గం ఎన్నడూ చూడని అభివృద్ధిని చూస్తోందన్నారు. ప్రజలు గతంలో ఎప్పుడూ అందుకోని సంక్షేమాన్ని అందుకుంటున్నారని పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు కేటాయించి సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణానికి రూ.340.26 కోట్లు కేటాయించడం, జలజీవన్ మిషన్ కింద గ్రామీణ తాగు నీటికి రూ.900 కోట్లు, అమృత్ స్కీం ద్వారా మాచర్ల పట్టణ తాగునీటి అవసరాలకు రూ.140 కోట్లు కేటాయింపులు జరపడంపై ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో తను ఎమ్మెల్యేగా పనిచేయడం అదృష్టంగా బావిస్తున్నట్లు పునరుద్ఘాటించారు. అడిగిందే తడవుగా మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు కేటాయించడం, నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీనివ్వడం చూస్తుంటే చంద్రబాబుకు ఈ ప్రాంత అభివృద్ధికి ఏ స్థాయిలో నిబద్ధతతో కట్టుబడి ఉన్నారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు ప్రజలతోపాటు తను సదా రుణపడి ఉంటానన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

అధైర్య పడకు.. మేమున్నాం..

● టీడీపీ కార్యకర్తను చూసి చలించిన సీఎం ● రూ. 10 లక్షలు అందిస్తామంటూ హామీ



అలేఖ్యరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు

మాచర్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): 'అలేఖ్యరావు ఎలా ఉన్నావు.. ఆరోగ్య పరిస్థితి ఏంటి.. కోలుకున్నావా..' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీడీపీ కార్యకర్తను పరామర్శించి, తాము అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పారు. గత శనివారం మాచర్ల పర్యటనలో భాగంగా కార్యకర్తలతో సీఎం సమావేశం అనంతరం.. ప్రత్యేకంగా మాచర్ల పట్టణానికి చెందిన ఆదూరి అలేఖ్యరావును ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దగ్గరుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్లారు. అలేఖ్యను చూసిన చంద్రబాబు చలించిపోయారు. సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ రోజున వైసీపీ రౌడీ గ్యాంగ్ దాడి చేసి.. విచక్షణా రహితంగా కాళ్లుచేతులు విరగ్గొట్టడంతో పాటు కారుతో తొక్కించిన ఘటనలో గాయపడ్డ అలేఖ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. పిల్లలు చదువులు ఎలా సాగుతున్నాయని సీఎం అడుగగా.. ఇద్దరు పిల్లలను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చదివిస్తున్నారని సమాధానమిచ్చారు. ఆపరేషన్ పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా.. ఇప్పటికి మూడుసార్లు కుడి కాలికి ఆపరేషన్ చేశారని, ఇప్పటికే రూ. 12 లక్షలు ఖర్చవగా ఎమ్మెల్యే భరించారని, మరో రెండు సార్లు ఆపరేషన్ చేయాల్సి ఉందని అలేఖ్య చంద్రబాబుకు తెలిపారు. 'నీలాంటి కరుడుగట్టిన పసుపు సైనికుడికి అన్యాయం జరగదరు. అధైర్య పడకు.. మేమున్నాం.. మీ కుటుంబం సంక్షేమంతోపాటు నీ ఆరోగ్యానికి కూడా మేము భరోసా ఇస్తాం. మరో రూ. 10 లక్షలు నగదు నీకు అందజేస్తాం.' అని సీఎం హామీ ఇచ్చారు. అలేఖ్యరావు కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకోవాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి సూచించారు.

సాగర్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల



సాగర్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 587.60 అడుగులు ఉంది. ఇది 305.86 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 8,807, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,657, 16 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగులు, 10 క్రస్ట్‌గేట్లను పది అడుగులు మేర ఎత్తి 2,70,938, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 3,25,602 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి 3,25,602 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 41 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 16,600, లీకుల ద్వారా 400, 11 గేట్లను నాలుగు మీటర్లు ఎత్తి 3,30,616, మొత్తం 3,47,616 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

ఎరువులు పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు: చీఫ్ విప్ జీవీ



వ్యవసాయాధికారులతో సమీక్షిస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత అన్న మాట వినిపించకూడదని, యూరియా, డీఏపీ పక్కదారి పట్టించేవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం జిల్లా, నియోజకవర్గ వ్యవసాయశాఖ అధికారులతో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువుల విషయంలో ఎవరు తప్పు చేసినా, ఏ పార్టీ వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేవుడి దయతో ఈసారి వర్షాలు బావుండి, ముందే సీజన్ ప్రారంభమైందని..ఈ మేరకు ఏ ఊరికి ఎంత ఎరువులు అవసరమో అంతంత నిల్వలు ఉంచాలని తేల్చిచెప్పారు. రైతు ఎన్ని ఎకరాలు పంట వేస్తే అంతటికీ.. యూరియా, డీఏపీ అందించేలా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు మాట్లాడుతూ అన్ని గ్రామాలతో పాటు సొసైటీల్లోనూ కావాల్సిన ఎరువుల నిల్వలు ఏర్పాటు చేశామని, ఏదైనా గ్రామాల్లో ఇబ్బంది ఉంటే దగ్గర్లోని సొసైటీల్లో తీసుకోవచ్చన్నారు. రైతుల అవసరాలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ఆ గ్రామాలకు ఎరువులు పంపిస్తున్నామన్నారు. డీఏపీ పరంగా ఎక్కడా సమస్య లేదని, యూరియా విషయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ రవికుమార్, ఏఓ వరలక్ష్మి, బొల్లాపల్లి, ఈపూరు, నూజెండ్ల వ్యవసాయ అధికారులు అబ్బూరి అంకారావు, రామారావు, ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.

దూదేకుల అభ్యున్నతికి కృషి

● కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల మీరా



మాట్లాడుతున్న నాగుల్ మీరా, పాల్గొన్న పీర్ అహమద్

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా, సామాజికంగా దూదేకలను బలోపేతంగా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల మీరా అన్నారు. గుంటూరులో నూర్ బాషా, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. నాగుల్ మీరా మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. పీర్ మహమద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలుగా ఉన్న జనాభాను ఒకటి, రెండు లక్షలుగా చూపిస్తూ దూదేకుల వారిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఇతర రంగాల్లో దూదేకులకు సరైన ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం లైజనింగ్ కమిటీ, కోర్ కమిటీకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ ఉమర్ ముక్తార్‌ను నియమించారు. ముక్తార్ మాట్లాడుతూ తన తండ్రి చమన్ ఏర్పాటు చేసిన సంఘంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు డాక్టర్ బాబు, షేక్ సలీం, డాక్టర్ దస్తగిరి, షేక్ సలీం, డి.మస్తానమ్మ, సాయిబాబా, విశ్రాంత డీఎస్పీ మహబూబ్ బాషా, విశ్రాంత తహసీల్దారు వలీ, లాల్‌వజీర్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల శాస్త్రవేత్తకు యంగ్ సైంటిస్ట్ అవార్డు

● వన్యపట్టుపురుగులపై పరిశోధనకు గుర్తింపు



ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఎంటమాలజీలో అవార్డుతో డాక్టర్ మొహమ్మద్ ముజేరుద్దీన్‌బేగ్

బాపట్ల, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): బాపట్ల శాస్త్రవేత్తకు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించింది. భారతప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ సిల్క్ బోర్డులో సైంటిస్ట్-డిగా పని చేస్తున్న డాక్టర్ మొహమ్మద్ ముజేరుద్దీన్‌బేగ్ జపాన్‌లోని క్యోటోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఎంటమాలజీలో ఈ అవార్డును పొంది దేశానికి గౌరవం తెచ్చిపెట్టారు. కర్లపాలెం మండల కేంద్రానికి చెందిన ఎండీ మొహిద్దీన్‌బేగ్ కుమారుడు డాక్టర్ మొహమ్మద్ ముజేరుద్దీన్ బేగ్. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పరిధిలోని బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యాభ్యాసం పూర్తిచేశారు. బాపట్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, వ్యవసాయక శాలలో అగ్రికల్చరల్ బీఎస్సీ పూర్తి చేశారు. ఉత్తమ ర్యాంక్‌తో ఢిల్లీలోని ఐసీఏఆర్‌లో ఏజీ ఎమ్మెస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉద్యోగం పొంది జపాన్ వెళ్లిన.. ఆయన అక్కడ పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రతి తరగతిలో స్కాలర్‌షిప్ పొందుతూ ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఆయన 125 దేశాలలో యంగ్ సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు. ఆయన నిర్వహించిన అనేక సెమినార్‌లకు అవార్డులు లభించాయి. డాక్టర్ ఎంఎంబేగ్ తన పీహెచ్‌డీ పరిశోధనలో ఎరిపట్టుపురుగు అభివృద్ధి, ప్రజావనంలో ఆహారం పాత్రను అధ్యయనం చేశారు. ఆయన పరిశోధనలో ఎయిలాంథస్ అల్టిస్సిమా అనే కొత్త అతిథ్య వృక్షం అనుకూలతను విజయవంతంగా నిరూపించడమే కాకుండా కృత్రిమ ఆహార రూపకల్పనలో కూడా మెరుగులు చేర్చి శీతల ప్రాంతాలలో సంవత్సరం పొడువున ఎరిపట్టు పురుగుల పెంపకం సాధ్యమయ్యే మార్గాన్ని సూచించారు. గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధి, స్థిరమైన పట్టు ఉత్పత్తికి ఆయన చేసిన పరిశోధనకు ఉన్న ప్రాముఖ్యత కారణంగా.. ఈ విజయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతను పలువురు ప్రముఖులు అభినందించారు.

అబ్దుల్‌కలాం స్ఫూర్తితో: డాక్టర్ ముజేరుద్దీన్‌బేగ్

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్‌లను స్ఫూర్తిగా తీసుకొని చదువుకున్నాను. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేసి, భవిష్యత్తులో మంచి పరిశోధనలు చేసి ఉన్నతంగా నిలిచేవిధంగా శ్రమిస్తాను. పట్టుపరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి సల్పుతాను. పట్టు కుటీ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేవిధంగా పరిశోధనలు విజయవంతం చేస్తాను. సంజీవనిగా పని చేసే ఉన్నతమైన పుట్టగొడుగుల పెంపకంపై పరిశోధనలపై దృష్టిసారిస్తాను.

శ్రేష్ట హాస్పిటల్స్‌కు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు



సినీ హీరోయిన్ రాశీ ఖన్నా నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ యడ్లవల్లి సుష్మిత



పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ గొట్టిపాటి నాగార్జున

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డ్స్- 2025లో గుంటూరు శ్రేష్ఠ హాస్పిటల్స్ రెండు ప్రత్యేక అవార్డులను సొంతం చేసుకుంది. ఎమర్జింగ్ లీడర్ ఇన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును హాస్పిటల్స్ డైరెక్టర్లు డాక్టర్ యడ్లపల్లి సుష్మిత, సర్వీస్ ఎక్సలెన్స్ ఇన్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ అవార్డును డాక్టర్ గొట్టిపాటి నాగార్జున అందుకున్నారు. డాక్టర్ గొట్టిపాటి నాగార్జున మాట్లాడుతూ శ్రేష్ఠ హాస్పిటల్ తమ అత్యుత్తమ సేవలకు ప్రతిఫలంగా అరుదైన గౌరవాలను అందుకుంటోందని సంతోషం వ్యక్తం చేశారు. క్లిష్టమైన గుండె, రక్తనాళ సమస్యల చికిత్సలో సరికొత్త చికిత్సలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తమ బృందం కృషితోనే తమకు ఈ స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అవార్డులు అందుకున్న వైద్యులను డాక్టర్లు, నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

లక్ష్యం దిశగా రైలు మార్గాల ప్రాజెక్టులు

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులకు ఐదు నెలల్లో ప్రాధాన్యం పెరిగింది. ముఖ్యంగా నిర్మాణ దశలో ఉన్న నూతన రైలు మార్గాలు, డబ్లింగ్ ప్రాజెక్టులను లక్ష్యం మేరకు పురోగతి సాధించే దిశగా పనులు జరుగుతున్నాయి. డీఆర్ఎం సుధేష్ణ సేన్ ప్రతివారం ఏదో ఒక సెక్షన్‌లో క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. దాంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నల్లపాడు - నంద్యాల సెక్షన్‌లో కొంత మార్గంలో ఇటీవలే 12 కిలోమీటర్ల దూరం డబ్లింగ్‌ని పూర్తి చేశారు. అలానే మరికొన్ని ప్రాజెక్టులను కూడా ఈ ఏడాది నవంబరు, డిసెంబరు నెలల్లో కొంత మేరకు పూర్తి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించారు.

● నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలు మార్గంలో ఇప్పటికే 90 కిలోమీటర్ల దూరం సెక్షన్ పూర్తి అయింది. డిసెంబరు నాటికి కనిగిరి వరకు పూర్తి చేసి.. కొత్త సంవత్సరంలో అక్కడి నుంచి ఒక రైలుని ప్రవేశ పెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అమరావతి రాజధానికి కీలకమైన నంబూరు - ఎర్రుబాలెం రైలు మార్గం 56.33 కిలోమీటర్లకు సంబంధించి రెవెన్యూ శాఖ భూసేకరణ ప్రక్రియని కొనసాగిస్తోంది. నల్లపాడు - నంద్యాల సెక్షన్‌లో దిగువమెట్ట - గాజులపల్లి మధ్యన 40 కిలోమీటర్ల దూరం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. అటవీ, వన్యప్రాణి తదితర శాఖల అనుమతులన్నీ రావడంతో సొరంగ మార్గంతో పాటు ఈ సెక్షన్‌ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఆఖరుకల్లా పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. నవంబరు నాటికి గాజులపల్లి - నంద్యాల సెక్షన్ పూర్తి చేస్తామని గుంటూరు రైల్వే డీఆర్ఎం సుధేష్ణ సేన్ పేర్కొన్నారు. నల్లపాడు - పగిడిపల్లి సెక్షన్‌లో డబ్లింగ్ ప్రాజెక్టుని విష్ణుపురం - మిర్యాలగూడ - కుక్కడం మధ్యన 30 కిలోమీటర్ల దూరాన్ని మరో ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించుకొన్నారు.

● సరుకు రవాణ విషయంలో 3.809 మిలియన్ టన్నులు లోడింగ్ చేసి గత ఏడాది కంటే 6.1 శాతం పెరుగుదలతో రూ. 712 కోట్లు ఆర్జించింది. 9 లెవల్ క్రాసింగ్ గేట్లు తొలగించి వాటి స్థానంలో ఆర్‌యూబీ, ఎల్‌హెచ్ఎస్, ఆర్‌వోబీలను నిర్మించి 4 ఇంటర్ లాకింగ్ చేయబడ్డాయి. స్క్రాప్ డిస్పోజల్ ద్వారా రూ. 20 కోట్ల లక్ష్యం కాగా 4,976 మెట్రిక్ టన్నులు డిస్పోజ్ చేసి రూ. 21.75 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

● అమృత్‌స్టేషన్ పునరాభివృద్ధి కింద మంగళగిరి స్టేషన్‌ని ఈ నెలాఖరు ప్రారంభిస్తామని డీఆర్ఎం సుధేష్ణ సేన్ తెలిపారు. ప్రయాణికుల సంఖ్య పెరగడం వల్ల ఆదాయం 12.29 శాతం పెరిగిందన్నారు. క్యాటరింగ్ ద్వారా కూడా 20 శాతం అదనపు ఆదాయం పెరిగిందని చెప్పారు. నంబూరు స్టేషన్‌లో అప్‌లూప్‌ని కామన్‌లూప్‌గా మార్చడం జరిగిందని డీఆర్ఎం వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 145, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

యువకుడిపై పోక్సో కేసు నమోదు

తాడికొండ, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థిని ప్రేమ పేరుతో లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై తాడికొండ పోలీసులు పోక్సో చట్టం కింద శనివారం రాత్రి నమోదు చేశారు. సీఐ వాసు వివరాల మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక గుంటూరులోని కళాశాలలో ఇంటర్ చదువుతోంది. పది నెలలుగా తాడికొండ గ్రామానికి చెందిన షేక్.అస్లాం అనే యువకుడు ప్రేమ పేరుతో బాలిక వెంటపడి వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో బాలిక తల్లిదండ్రులకు, తాతయ్యకు విషయాన్ని తెలియజేసింది. బాలిక తాతయ్య ఆ యువకుడిని పలుమార్లు హెచ్చరించిన తన తీరు మార్చుకోలేదు. అంతే కాకుండా తన ప్రేమను ఒప్పకోక పోతే చంపుతానని బాలిక తాతయ్యను బెదిరించాడు. దీంతో తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

108 అంబులెన్స్, ద్విచక్ర వాహనం ఢీ

● ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు



మృతి చెందిన నరేష్

కొల్లూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం, 108 అంబులెన్స్ వాహనం ఎదురెదురు ఢీకొనడంతో.. ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఆదివారం ఎస్ఐ అమరవర్ధన్ తెలిపిన వివరాల మేరకు.. నిజాంపట్నం మండలానికి చెందిన 108 అంబులెన్స్ పేషెంట్‌ను తెనాలి వైద్యశాలకు తీసుకెళ్తోంది. కొల్లూరు గాంధీనగర్ వద్ద కొల్లూరుకు చెందిన ముగ్గురు యువకులు వేమూరు వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తూ అంబులెన్స్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో షేక్ నరేష్ (19) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక కూర్చున్న పాలపర్తి రామకోటేశ్వరరావు, అక్షయ అభిజిత్ స్వల్పంగా గాయపడ్డారు. నరేష్, రామకోటేశ్వరరావును, పేషెంట్ వేర్వేరు 108 అంబులెన్స్‌లలో తెనాలి వైద్యశాలకు తరలించారు. నరేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామకోటేశ్వరరావు చికిత్స పొందుతున్నాడు. అక్షయ్ అభిజిత్, అంబులెన్స్ డ్రైవర్ ముద్రబోయిన సుబ్బారావును ఎస్ఐ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

వెంటాడుతున్న 'అప్పు' ఒత్తిడి..

సత్తెనపల్లి రూరల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ముగ్గురి ఆత్మహత్యకు కారణమైన 'అప్పు'.. ఆ కుటుంబాన్ని ఇంకా వెంటాడుతోంది. తండ్రి చేసిన బాకీ తీర్చాలంటూ కుమార్తెపై అప్పుల వాళ్ల ఒత్తిడి పెరగడంతో.. బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఫణిదం గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి.. శ్రీనివాసరావు అనే వ్యక్తి వద్ద అప్పు తీసుకోవడం.. అతను అప్పు తీర్చలేక పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించడం, అతనికేమైనా అవుతుందేమోననే భయంతో శ్రీనివాసరావు పురుగుమందు తాగడం, ఇది తెలిసి అతని భార్య, కుమారుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకోడం విధితమే. చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీనివాసరావు కూడా గ్రామస్థులకు, బంధువులకు సుమారు రూ.7 లక్షల వరకు బాకీ పడ్డాడు. అందరికీ ప్రామిసరీ నోట్లు రాసి ఇచ్చాడు. అతనికి స్థలం, సొంత ఇల్లు ఉంది. అవి కుమార్తె కటకం జ్యోతి, అల్లుడు చంద్రశేఖర్‌కు దక్కుతాయి. దీంతో తమ అప్పులు తక్షణమే తీర్చాలని అప్పుల వాళ్ల వారిపై ఒత్తిడి తీసుకొచ్చారు. సమయం అడిగినా వినిపించుకోకపోవడంతో సత్తెనపల్లి రూరల్ పోలీసులకు భార్యాభర్తలు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ అమీనుద్దీన్ ఫణిదం చేరుకుని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, అప్పులు ఇచ్చిన వారితో మాట్లాడారు. బాధితులు అడిగిన గడువు ఇవ్వాలని సూచించారు. దీంతో అప్పుల వాళ్లు మిన్నకుండిపోయారు. శ్రీనివాసరావు స్థలం బ్యాంకు తనఖాలో ఉంది.

సూర్యఘర్.. జాప్యం

(5వ పేజీ తరువాయి)

ఆశించిన స్థాయిలో ఆదరణ కానరావడంలేదు. ఇప్పటి వరకు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సూర్యఘర్ పథకానికి సంబంధించి 1,16,174 దరఖాస్తులను విద్యుత్ అధికారులు ఆమోదించారు. ఇందులో ఇప్పటి వరకు మూడు జిల్లాల్లో కలిపి 5,909 యూనిట్లు మాత్రమే ఏర్పాటు చేశారంటే అధికారుల నిర్లక్ష్యం ఏవిధంగా ఉందో తెలుసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితం, డ్వాక్రా సంఘ సభ్యులకు ప్రాధాన్యం ఇచ్చినా ఫలితం అంతంత మాత్రంగానే ఉంది. డాబా ఇళ్లు లేకపోయినా.. ఖాళీ స్థలాల్లోనూ సోలారు ప్యానల్స్ ఏర్పాటు చేసుకోండని కోరుతున్నా వినియోగదారులు ముందుకు రావడంలేదు.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అంతంతే..

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుపై ఇప్పటికే సర్వే నిర్వహించారు. అయితే సౌరశక్తి యూనిట్ల ఏర్పాటు నామమాత్రంగా కూడా లేదు. ఆయా కార్యాలయాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలున్నాయి.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల గ్రామాలకు చెందిన 13మంది లబ్ధిదారులకు ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు. 13మంది ఆర్థిక సాయం కోసం ఆనందబాబుకు అర్జీదాఖలు చేయగా, స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10,12,234లు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కులను గుంటూరులోని క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ

బాపట్ల, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొత్తా బజారులో ఆదివారం స్మార్ట్ న్యూరేషన్ కార్డులను ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్ సలీమాలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్డులతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందవచ్చు అని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఆలయ పునర్ నిర్మాణానికి విరాళాలు



ప్రపత్త్యాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేస్తున్న అన్నం పవన్ కుమార్ తదితరులు

బాపట్ల, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సూర్యలంక రోడ్డులోని శ్రీసువర్చల సమేత ప్రపత్త్యాంజనేయస్వామి దేవాలయం పునర్ నిర్మాణపనులకు ఆదివారం దాతలు విరాళం అందజేశారు. అన్నం వెంకటరాజేశ్వరరావు జ్ఞాపకార్థం టీవీఎల్ మహేశ్వరి, అన్నం పవన్‌కుమార్‌లు రూ.లక్షా11వేలు అందజేశారు. కొక్కిరాల ఏడుకొండలు జ్ఞాపకార్థం కొక్కిరాల వెంకటమణికంఠ రూ.25,116 విరాళం కమిటీసభ్యులకు అందజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఆదివారం ఎన్జీవో హోమ్‌లో సన్మానించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసఫ్ సుధీర్‌బాబు, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిలానీ, రాష్ట్ర కౌన్సిలర్లు ఉదయ్‌శంకర్, నరసింహారావు, సుబ్బారావు, సీవీ నాగరాజు, షేక్ ఆదాంబి, నూరుబాషా సుభానీ, ముజిఫర్‌జానీ, గవిని శ్రీనివాస్, తోట శివయ్య, నారాయణ, జిలానీ, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభ్యుదయం కోసం గురజాడ కృషి

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సమాజ అభ్యుదయం కోసం కృషిచేసిన త్యాగమూర్తులలో గురజాడ అప్పారావు ప్రముఖులని సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. ఆదివారం బాపట్ల సాహితిభారతి ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 163వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితిభారతి కోశాధికారి ఆదంషఫీ, ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రిరావు, ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడుతూ గురజాడ అప్పారావు కన్యాశుల్కం దురాచారాన్ని రూపుమాపారని తన సాహిత్యం ద్వారా సమాజాన్ని చైతన్యపరిచారన్నారు. అనంతరం రచయితలు కె.కాళీదాసు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కస్తూరి శ్రీనివాసరావు తదితరులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ

కొల్లూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రమాదవశాత్తూ కృష్ణానదిలో పడి మృతిచెందిన తోడేటి హర్షవర్ధన్ కుటుంబ సభ్యులను చింతలంకలో ఆదివారం టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మైనేని ఆ కుటుంబానికి రూ.10 ఆర్థిక సాయం అందించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొల్లూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం ఆదివారం కొట్టుకువచ్చింది. ఎస్ఐ అమరవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఈపూరులంక గ్రామం వద్ద కృష్ణానది ఒడ్డున మృతదేహం ఉన్నట్లు గ్రామస్థులు సమాచారం ఇవ్వడంతో వెళ్లి పరిశీలించారు. 50సంవత్సరాల వయసు కలిగిన ఒక పురుషుని మృతదేహం ఉన్నట్లు గుర్తించామన్నారు. అతని వివరాలు కోసం ఆరా తీస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో భద్రపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

కొత్తపాలెం వద్ద పంటకాల్వలో..

కర్లపాలెం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపాలెం దగ్గర ఉన్న పంటకాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. తుమ్మలపల్లి వీఆర్వో సుధాకర్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతుడి వయస్సు 25నుంచి 35 సంవత్సరాలలోపు ఉంటాయని, ఎరుపురంగు రౌండ్‌నెక్ టీషర్ట్, బులుగురంగు ప్యాంట్‌తో ఉన్నాడన్నారు. మృతదేహాన్ని గుర్తించినవారు కర్లపాలెం పోలీసుస్టేషన్ 9440900870కు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం బాపట్ల ఏరియావైద్యశాలకు తరలించామన్నారు.

మధ్యాహ్న భోజనం సరుకుల్లో సిబ్బంది చేతివాటం

● పిల్లలకు అరకొరగా భోజనం ● పట్టించుకోని ఉపాధ్యాయులు







ఓల్డుటౌన్‌లోని నేతాజీ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన సరుకులను తీసుకుని వెళుతున్న సిబ్బంది

రేపల్లె, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజనం అందించేందుకు సరిపడా సరుకులు ఇస్తుంటే వాటిని కొందరు దళారులు అక్రమంగా తీసుకుని వెళుతున్నా పాఠశాలలోని ఉపాధ్యాయులు పట్టించుకోవటం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం సరుకులు పక్కదారి పడుతుంటే నాణ్యమైన భోజనం విద్యార్థులకు ఎలా పెడతారంటూ పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఓల్డు టౌన్‌లోని నేతాజీ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్నభోజనానికి సంబందించిన సరుకులను నెలలో నాలుగు సార్లు మూటలు కట్టుకుని ఇళ్ళకు తీసుకు వెళుతున్నారు. సుమారు 230మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహించే వాళ్ళే పాఠశాలను మూసివేసిన తరువాత రాత్రివేళల్లో తెల్లవారుజామున సమయాల్లో పాఠశాల తాళాలు వారిదగ్గర ఉండటంతో ఇళ్ళకు సరుకులను ఇళ్ళకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం పట్టించుకోవటం లేదంటూ ఆరోపిస్తున్నారు. పిల్లలకు వండిపెట్టాల్సిన ఆహారపదార్థాలకు సంబంధించిన సరుకులు మూటలు మూటలుగా తీసుకుని వెళుతుంటే పిల్లలకు నాణ్యమైన ఆహారం ఎలా పెడతారంటూ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టిసారించి సరుకులు పక్కదారి పట్టించేవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

● విద్యుత్ దీపాలతో ఆలయాల అలంకరణ

వేమూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధి గ్రామాల్లో సోమవారం నుంచి ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలను ముస్తాబు చేశారు. జంపని రామేశ్వరాలయం, వేమూరు రాలింగేశ్వర ఆలయం, చావలి గోగులమ్మ ఆలయం, వాలేశ్వరాలయం, అబ్బనగూడవల్లి, బలిజేపల్లి, బూతుమల్లి, చంపాడు, చదలవాడ, వరహాపురం శివాలయాలలో చావలిలోని రామ మందిరాలలో వార్షిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయాలను, మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం ఆలయాలలో తిరుమంజన కార్యక్రమం జరిపారు. సోమవారం ఉదయం కలశ ప్రతిష్ఠాపనతో ఉత్సవాలు ప్రారంభించనున్నారు. విజయదశమి వరకు విశేష అలంకరణలు శ్రీచక్రపూజలు జరుపనున్నారు.

● రేపల్లె: నియోజకవర్గంలో సోమవారం నుంచి జరిగే దసరా మహోత్సవాలకు ఆలయాలను సిద్ధంచేశారు. ఇసుకపల్లిలోని భ్రమరాంబ చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయంలో దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి వెంకటఅప్పలాచార్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లుచేశారు. నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో ఆయా దేవాలయాల్లో దసరా నవరాత్రులకు ఏర్పాట్లుచేశారు.

● చెరుకుపల్లి: గుళ్ళపల్లిలోని శ్రీగంగాంబికాసమేత ఆనందీశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 22నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ తెలిపారు.

● బాపట్ల, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): శ్రీలలిత త్రిపురసుందరి పీఠం ఆధ్వర్యంలో కోన ప్రభాకరరావు కళాక్షేత్రం టౌన్‌హాలులో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు. వివరాలకు 9701489906లో సంప్రదించవచ్చన్నారు.

● భట్టిప్రోలు(కొల్లూరు), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 22 నుంచి అక్టోబరు 2 వరకు మండలంలో జరగనున్నాయి. భట్టిప్రోలులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం నుంచి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు కమిటీ సభ్యులు టి.సాయిబాబా తెలిపారు. నవరాత్రుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు దేవాలయంలో జరుగుతాయన్నారు.

● పిట్టలవానిపాలెం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అల్లూరులోని శ్రీలక్ష్మీనరసింహస్వామివారిదేవస్థానంలో ఈ నెల 22నుంచి శ్రీదేవీశరన్నవరాత్రుల మహోత్సవాలు అక్టోబరు 2వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంవీఎస్ వర్మ, దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడు పెనుమత్స రవివర్మలు తెలిపారు.

పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): బావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జగన్నాథపురంలోని సెయింట్‌జాన్ లూథరన్ చర్చిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీహరిరావు, సెక్రటరీ జేవీ కృష్ణారావు, కాళిదాసు, బందా బాబు, జెట్టి జోసఫ్‌లు పాల్గొన్నారు.

700 మందికి వైద్య పరీక్షలు

చుండూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు గుదేటి బ్రహ్మారెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం చుండూరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తెనాలి దివి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో మండలంలోని 17 గ్రామాల నుంచి వచ్చిన 700 మందికి పైగా రోగులకు ఉచితంగా వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గుదేటి బాలకోటిరెడ్డి, ఎల్లారెడ్డి, వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.

కలెక్టర్‌కు రథోత్సవ ఛాయాచిత్రం బహూకరణ

బాపట్ల, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను ఫొటోగ్రాఫర్, అంతర్జాతీయ అవార్డుగ్రహీత డాక్టర్ పీవీఎస్ నాగరాజు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవార్డు తెచ్చిన శ్రీభావదేవుని రథోత్సవం ఛాయాచిత్రాన్ని కలెక్టర్‌కు నాగరాజు బహూకరించారు.

మోదుకూరులో ఫొటోగ్రఫీ సదస్సు, ప్రదర్శన

చుండూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ అనుబంధ సంస్థ ఫొటోజనిక్ ఆర్ట్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఫొటోగ్రఫీపై సదస్సు, ప్రదర్శన మోదుకూరులో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు కానాల సుధాకరరెడ్డి, తియ్యగూర సీతారామిరెడ్డి ఆదివారం తెలిపారు. ఫొటోగ్రాఫర్స్‌కు ఫొటో కంపోజిషన్, ఫొటోగ్రఫీ గ్రామర్, లైటింగ్ టిక్కెట్లు, ఫొటోమాట్‌లపై తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

కల్వర్టులో మృతదేహం

భట్టిప్రోలు (కొల్లూరు), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కల్వర్టులో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన వెల్లటూరు కరకట్ట సమీపంలో జరిగింది. ఎస్ఐ శివయ్య కథనం మేరకు.. మండలంలోని వెల్లటూరు నుంచి చింతమోటు వెళ్లే కరకట్ట దిగువ మార్గంలో శ్రీను షాపు ఎదురుగా ఉన్న కల్వర్టు దగ్గర కాల్వలో కంచర్ల రమేష్ (55)మృతదేహం ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. మృతుడు కొల్లూరు మండలం, తురకపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. వెల్లటూరు వీఆర్వో శివరామకృష్ణ, రమేష్ భార్య కస్తూరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

డీఎస్సీ అభ్యర్థులకు మాన్యువల్ కౌన్సెలింగ్‌లో స్థానాలు కేటాయించాలి

● ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిపూర్ణప్రసాద్

వేమూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నాలుగు సంవత్సరాలుగా కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటి ఉపాధ్యాయులుగా ఎంపికైన 2025 డీఎస్సీ అభ్యర్థులకు మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా ఖాళీలను ఎంపిక చేసుకునే సదుపాయాన్ని కల్పించాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిపూర్ణప్రసాద్ కోరారు. ఆదివారం వేమూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు సహకారంతో ప్రత్యక్షంగా ఉపాధ్యాయ ఖాళీలను ఎంపిక చేసుకుని సంతోషంగా విధులలో చేరే అవకాశం ఏర్పడుతుందన్నారు. వందలాది ఖాళీలు ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా ముఖ్యంగా కర్నూలు జిల్లాలో 1731 ఎస్‌జీటీ ఖాళీలకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఇవ్వడం నూతన ఉపాధ్యాయులకు కష్టసాధ్యమన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి తప్పనిసరిగా మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఉపాధ్యాయుల ఖాళీలను కోరుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. సమావేశంలో బాపట్ల జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీనివాసకుమార్, చుండూరు మండల అధ్యక్షుడు రమేష్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ తీరు హాస్యాస్పదం

● సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి

బాపట్ల, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీకి రాకుండా జగన్ వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉంది. సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పోతానంటే నేనేమైన పోవద్దన్నానా అని జగన్ అవాకులు, చెవాకులు పేలటం ప్రజాస్వామ్యాన్ని అవమానించి హేళన చేయటమే అవుతుందన్నారు. జగన్‌కు ఇన్నాళ్ళుగా తనకు అర్హత లేకున్న ప్రతిపక్షహోదా ఇస్తేనే శాసనసభకు వస్తానని అనేకసార్లు ప్రకటనలు చేశారు తప్ప ఒక్కసారి కూడా అసెంబ్లీకి పోదల్చుకున్న వైసీపీ ఎమ్మెల్యేలను వెళ్ళవచ్చు అని చెప్పకపోవటం దారుణం అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించింది ముసుగు వేసుకొని మూలన కూర్చోడానికా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల హక్కులు, స్వేచ్ఛను హరించే దుర్మార్గపు చర్య జగన్‌ది అని కొల్లా పేర్కొన్నారు.

నేడు శ్రీచింతలమ్మ-అంకమ్మ వార్లకు సారె

కొల్లూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గ్రామ దేవతలైన శ్రీచింతలమ్మ-అంకమ్మ అమ్మవార్లకు సారె కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీపార్వతి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 8గంటలకు శ్రీపార్వతి అమ్మవారి దేవస్థానం నుంచి భక్తులందరూ కలిసి ఊరేగింపు అమ్మవార్లకు సారె సమర్పించనున్నారని, మహిళ భక్తులు విచ్చేసి జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

కళాశాల అభివృద్ధికి వెంకట కృష్ణారావు కృషి చిరస్మరణీయం

● ఎస్వీఆర్ఎం కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ బుచ్చయ్యచౌదరి



కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది

నగరం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల అభివృద్ధికి వ్యవస్థాపక సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాదెళ్ళ వెంకటకృష్ణారావు కృషి చిరస్మరణీయం అని ఎస్వీఆర్ఎం కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. నాదెళ్ళ వెంకటకృష్ణారావు 29వ వర్ధంతిని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ నాదెళ్ళ వెంకటకృష్ణారావు దూరదృష్టి కలవారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో కళాశాల మొదటిస్థానంలో ఉండడంలో నాదెళ్ల పాత్ర ఎనలేనిదన్నారు. విశ్రాంత అధ్యాపకులు కె.సాంబశివరావు, వల్లభనేని విష్ణువర్ధన్, కామర్స్ డిపార్టుమెంట్ వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, పి.వెంకటనారాయణ, కళాశాల ఇంటర్మీడియట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డి.నాయుడురెడ్డి, సూపరింటెండెంట్ పి.అమరేష్‌రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

వేమూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దళితులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘాల సమాఖ్య సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం వేమూరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కైకలూరు సమీపంలో దళితులపై జనసేన పార్టీ నాయకులు చేసిన దాడులను ఖండిస్తూ ర్యాలీ చేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి రైల్వేగేటు వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం సమావేశంలో రిటైర్డ్ టెలికాం ఉద్యోగుల యూనియన్ నాయకుడు పురుషోత్తం మాట్లాడుతూ, దోషులను కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో వేమూరు మండలం అంబేద్కర్ యువజన సంఘాల సమాఖ్య కన్వీనర్ టి.సురేష్, టి.రా జా, టి.మహేష్, కె.గోపికృష్ణ, కె.అభి, పలు గ్రా మాల అంబేద్కర్‌యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

● డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ



డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల నమోదు అవుతున్న సీజనల్ వ్యాధులు కారణంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. ప్రజలకు ఏమైనా ఆరోగ్యసమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబరు 08643 220226కు ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు.

త్రోబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికలు



విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ముప్పలనేని శ్రీనివాసరావు

బాపట్ల రూరల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): త్రోబాల్ జూనియర్ బాలబాలికల రాష్ట్ర జట్టు ఎంపిక కార్యక్రమం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం గుంటూరు జిల్లా త్రోబాల్ అసోసియేషన్ సెక్రటరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రాష్ట్ర జట్టు ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొని ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 120మందికి పైగా బాలబాలికలు హాజరయ్యారు. ఎంపికైన రాష్ట్ర జట్టు అక్టోబరు 24వ తేదీ నుంచి గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి బాలబాలికల పోటీల్లో పాల్గొంటారని రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెక్రటరి ప్రభుకుమార్ తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరి మానం నాగేశ్వరరావు, కరస్పాండెంట్ వెంకయ్య చౌదరి, వివిధ కళాశాలల పీడీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు హైవెండ్ విద్యార్థుల ఎంపిక

కర్లపాలెం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని హైస్కూల్ ఎండీ బి.సాయిమహేంద్రబాబు తెలిపారు. మేడికొండూరు మండలం కొర్రపాడు జడ్పీహైస్కూల్లో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీలలో తమ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. అక్టోబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా తరుపున వీరు పాల్గొంటారని వివరించారు. బాలుర విభాగంలో మారని నరసింహారెడ్డి, బాలికల విభాగంలో ఆట్ల దివ్యశ్రీ, మారని మహాలక్ష్మి ఎంపికయ్యారన్నారు.

గోవాడలో ఘనంగా కోటి కుంకుమార్చన

అమృతలూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ శైవక్షేత్రం గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయంలో కోటి కుంకుమార్చన పూజ నిర్వహించారు. భాద్రపద మాస ఆదివారం అమావాస్య సందర్భంగా పార్వతీ సమేత బాలకోటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక లలితా సహస్ర నామపూజ, కోటి కుంకుమార్చన హోమం జరిపారు. ఈ సందర్భంగా గూడవల్లి మైత్రేయ ఆశ్రమం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పూజా కార్యక్రమాలను అర్చకులు స్వర్ణ వెంకట శ్రీనివాసశర్మ, శ్రీధర్‌శర్మలు నిర్వహించారు. ఆలయ ఈవో అశోక్ కుమార్, సర్పంచ్ మండవ విజయలక్ష్మి, పొన్నపల్లి సత్యనారాయణ, ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, పావులూరి రమేష్, పావులూరి సుబ్బారావు, తోలు బాలకృష్ణ, గంటా నిర్మల, హరే శ్రీనివాస, వివిధ భజన సంఘాల మహిళలు పాల్గొన్నారు.

తెలుగు యువత మండల అధ్యక్షుడిగా ఆట్ల బాలశంకర్‌రెడ్డి

కర్లపాలెం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): కర్లపాలెం టీడీపీ మండల యూత్ అధ్యక్షుడిగా ఆట్ల బాలశంకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆట్ల బాలశంకర్‌రెడ్డిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాలశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తానని పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నరేంద్రవర్మ అడుగుజాడల్లో వారి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానని బాలశంకర్‌రెడ్డి పేర్కొన్నారు.

వేటపాలెం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

చుండూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వేటపాలెం పంచాయతీ కార్యదర్శి ఐ.శివరామకృష్ణను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం వేటపాలెం పంచాయతీ కార్యదర్శిగా ఉన్న శివరామకృష్ణ గతంలో చుండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న సమయంలో అక్కడి సర్పంచ్ ఉయ్యూరు అప్పిరెడ్డితో కలిసి గ్రామ పంచాయతీ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు కలిసి రూ.13.78లక్షలు మేర నిబంధనలు పాటించకుండా అవకతవకలకు పాల్పడ్డారని, విచారణలో వెల్లడైంది. చుండూరుకు చెందిన గుదేటి ఎల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేశారు. అవకతవకలు విచారణలో బహిర్గతం కావడంతో కార్యదర్శి శివరామకృష్ణను ఉద్యోగం నుంచి తొలగించడంతో పాటు సర్పంచ్ అప్పిరెడ్డి చెక్ పవర్‌ను రద్దు చేస్తూ కలెక్టర్ ఉత్వర్వులు జారీ చేశారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

చుండూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఎంపీపీ రూబేను సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎలాంటి అభివృద్ధి పనులకు, అంచనాలకు ఆమోదం కాని, చర్చలు కాని లేకుండా సమావేశం మొక్కుబడిగా సాగింది. కొన్ని గ్రామాల్లో దోమల నిర్మూలన గురించి, మురుగునీటి సమస్యల గురించి సభ్యులు ప్రశ్నించారు. ఎంపీడీవో సుదీప మాట్లాడుతూ, ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఈవోపీఆర్డీగా పనిచేసి తాడేపల్లి ఎంపీడీవోగా ప్రమోషన్‌పై వెళ్లిన పి.ఉషారాణిని మండల పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, సభ్యులు సత్కరించారు.

త్రోబాల్ రాష్ట్రస్థాయి బాలబాలికల జట్ల ఎంపిక

బాపట్ల, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి బాలబాలికల జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పీడీ రామారావు, బాపట్ల పబ్లిక్ స్కూల్ పీడీ సయ్యద్ అన్వర్‌పాషా, కంకటపాలెం పీడీ తిరుపతిరావు, అప్పికట్ల పీడీ సురేంద్ర, యాజలి పీడీ మేరిలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 120మందికిపైగా బాలబాలికలు పాల్గొన్నారు. ఎంపికైన రాష్ట్ర జట్లు ఈ నెల 24 నుంచి 27 వరకు గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి బాలబాలికల పోటీలలో పాల్గొంటారని త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి టి.ప్రభుకుమార్ తెలిపారు. జట్ల ఎంపిక కార్యక్రమంలో ఇండియన్ త్రోబాల్ ప్లేయర్స్ రాజేష్, మురళి, ఉమామహేష్, మౌనీష్ సీహెచ్ పావని పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు, కరస్పాండెంట్ వెంకయ్యాచౌదరి, కోశాధికారి కోట వీరబ్రహ్మయ్య తదితరులు సహకరించారు.



త్రోబాల్ రాష్ట్ర జట్టుతో అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు



ఇంద్రకీలాద్రికి దసరా శోభ

నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

- ఈఏడాది 20 లక్షలమంది భక్తులు వస్తారని అంచనా
- 29న దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు

విజయవాడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి అమ్మవారికి స్నపనాది క్రతువు నిర్వహిస్తారు. తొలిరోజు అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిస్తారు. ఉదయం 8-8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ ఏడాది దేశం నలుమూలల నుంచి ఉత్సవాలకు 20 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ప్రొటోకాల్ జాబితాలో ఉన్న వీఐపీల కోసం స్లాట్ విధానాన్ని తీసుకొచ్చారు. ఉదయం 7-9, మధ్యాహ్నం 3-5 గంటల వరకు కల్పిస్తారు. ఈ ఏడాది భక్తుల కోసం 20 లక్షల లడ్డూలను సిద్ధం చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల కారణంగా ఇంద్రకీలాద్రి విద్యుత్ వెలుగుల్లో దేదీప్యమానంగా వెలుగుతోంది. 29వ తేదీ మూలానక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిస్తారు. ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

శరన్నవరాత్రులు ముగిసే వరకు అమలు

విజయవాడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై సోమవారం నుంచి ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రి మహోత్సవాల కారణంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపులు విధించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్టు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు.

- హైదరాబాద్-విజయవాడ-హైదరాబాద్-విశాఖపట్నం మార్గంలో రాకపోకలు సాగించే భారీ వాహనాలు నల్లకుంట వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి చిన్నఅవుటపల్లి వద్ద దిగి హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలి. విశాఖ నుంచి వాహనాలు చిన్నఅవుటపల్లి వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి నల్లకుంట వద్ద దిగి హైదరాబాద్ మార్గంలోకి వెళ్లాలి.
- హైదరాబాద్ - మచిలీపట్నం-హైదరాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు నల్లకుంట వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి చిన్నఅవుటపల్లి వద్ద దిగాలి. కేసరపల్లి మీదుగా మచిలీపట్నం చేరుకోవాలి. ఇటు నుంచి వెళ్లే వాహనాలు కేసరపల్లి వద్ద నుంచి చిన్నఅవుటపల్లి వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కాలి.
- హైదరాబాద్-చెన్నై-హైదరాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు నార్కట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల మీదుగా గుంటూరు చేరుకుని అక్కడి నుంచి చెన్నై వెళ్లాలి. చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాలి.
- చెన్నై-విశాఖపట్నం-చెన్నై మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు ఒంగోలు, త్రోవగుంట, చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా వెళ్లాలి. విశాఖ నుంచి చెన్నై వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాలి.

నేటి నుంచి శ్రీశైలంలో దసరా మహోత్సవాలు



శ్రీశైలం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా శ్రీశైల క్షేత్రంలో సోమవారం నుంచి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 2వ తేదీ వరకు ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలో యాగశాల ప్రవేశం చేసి గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, కంకణపూజ, కంకణధారణ తదితర పూజలు నిర్వహించనున్నారు. భ్రమరాంబికాదేవి అమ్మవారు సోమవారం శైలపుత్రి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. స్వామి, అమ్మవార్లకు భృంగి వాహన సేవ నిర్వహించనున్నారు.

ఉత్తరాంధ్రకు వాయు‘గండం’

- పిడుగులతో భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక
- బెజవాడలో 13 సెంటీమీటర్ల వర్షం.. నేడు ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

విశాఖపట్నం/అమరావతి, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి):ఉత్తరాంధ్రకు వాయు గుండం పొంచి ఉంది. ఈ నెల 26న వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం 27న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా ప్రాంతాలకు ఎక్కువగా ఉంటుందని, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోమవారం ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీంతో సోమ, మంగళవారాల్లో ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 25న తూర్పుమధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. మూడు రోజుల వ్యవధిలో ఏర్పడనున్న రెండు అల్పపీడనాల ప్రభావంతో ఈనెల 24 నుంచి 27 వరకు కోస్తా, రాయలసీమలో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మరోవైపు, కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులు, ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. విజయవాడ సింగ్‌నగర్‌లో 13, చిత్తూరు జిల్లాలోని కాగితలో 8.3, ఏలూరు జిల్లా కాకర్లమూడిలో 8, ప్రకాశం జిల్లా సింగరాయకొండలో 6.9, చిత్తూరులోని యాదమర్రిలో 6.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు, ఒకట్రెండుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని నిపుణుడొకరు తెలిపారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



కప్పస్తంభం వద్ద జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

సింహాచలం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సింహాచలంలోని వరాహలక్ష్మీనృసింహస్వామిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. న్యాయమూర్తి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని, బేడామండప ప్రదక్షిణ చేసిన అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు తరువాత పండితులు ఆశీర్వచనాలీయగా, ఈఓ శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను జ్ఞాపికగా అందజేశారు.

నేటి నుంచి విశాఖలో 28వ జాతీయ ఈ గవర్నెన్స్ కాన్ఫరెన్స్

- ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ అమలుతీరు బాగుంది
- కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి

విశాఖపట్నం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): విశాఖ వేదికగా 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ కాన్ఫరెన్స్‌ను ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్టు కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి వి.శ్రీనివాస్ వెల్లడించారు. విశాఖలో ఆదివారం మాట్లాడుతూ.. వికసిత్ భారత్, సివిల్ సర్వీసెస్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో సదస్సు ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభిస్తారన్నారు. ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ అమలుతీరు బాగుందని, ప్రస్తు తం 738 రకాలు సేవలు అందిస్తున్నారని, దీనిని దేశంలోనే అత్యుత్తమ మోడల్‌గా అభివర్ణించారు. విశాఖ డిక్లరేషన్‌లో దీనిని భాగం చేసి దేశమంతా అమలు చేసేందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 200 మందికిపైగా ప్రతినిధులు సదస్సులో పాల్గొంటారన్నారు. అత్యుత్తమ కార్యక్రమాలు నిర్వహించిన వారికి ఈ గవర్నెన్స్- 2025 అవార్డులు అందిస్తామన్నారు.

కూటమి నేతలపై అనుచిత పోస్టులు

- వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త అరెస్టు



వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌తో అంజాద్ ఖాన్ (ఫైల్)

పుట్టపర్తిరూరల్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,మంత్రి నారా లోకేశ్‌పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం వెల్లడించారు. కదిరి పట్టణానికి చెంది న కౌలేపల్లి అంజాద్‌ఖాన్ అలియాస్ మెగా అంజాద్ వైసీపీ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తుండేవాడు. రెండ్రోజుల క్రితం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై అనుచిత పోస్టులు పెట్టడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు.

27లోపు డిమాండ్లు పరిష్కరించాలి

- లేదంటే పెన్షన్ పంపిణీని నిలిపేస్తాం
- ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ

పెనమలూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఈనెల 27 లోపు తమ డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్చలకు పిలవని పక్షంలో అక్టోబరు 1 నుంచి పెన్షన్ పంపిణీని నిలుపుదల చేసేందుకు వెనుకాడబోమని ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ హెచ్చరించింది. పోరంకిలో ఆదివారం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బగ్గా జగదీష్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో కలెక్టర్లకు, ఇతర అధికారులకు జేఏసీ తరఫున నోటీసులు అందజేస్తామన్నా రు. 26, 27 తేదీల్లో ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న అఫిషియల్ వాట్సాప్ గ్రూపుల నుంచి ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా వైదొలుగుతారన్నారు. 28న రాయలసీమ వేదికగా కర్నూలు జిల్లాలో ప్రాంతీయ సమావేశం ఏర్పాటుచేసి తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని తెలిపారు.

తిరుమలేశుడి బ్రహ్మోత్సవాలకు రేపు అంకురార్పణ

- ఎల్లుండి ధ్వజారోహణంతో ఉత్సవాలు ఆరంభం

తిరుమల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల బ్రహ్మోత్సవాలను ప్రారంభించడానికి మంగళవారం అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం ఆలయంలో సేనాధిపతిని అలంకరించి విశేష సమర్పణ గావిస్తారు. అనంతరం తిరుచ్చిపై ఆశీనులు చేస్తారు. రాత్రి ఏడు గంటలకు ఆలయం నుంచి బయల్దేరి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. తర్వాత ఆలయానికి చేరుకున్న అనంతరం రంగనాయకమండపంలో ఆస్థానం జరుగుతుంది. యాగశాలలో అర్చకస్వాములు ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ(బీజవాపం) కార్యక్రమం నిర్వహిస్తారు. 24వ తేదీన ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభవుతాయి.

తప్పుడు వార్తలను నమ్మకండి

- కపిలతీర్థంలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదు: టీటీడీ

తిరుమల, సెప్టెంబరు21(ఆంధ్రజ్యోతి): తిరుమలలో తొక్కిసలాట జరిగిందని, కపిలతీర్థంలో ఏర్పాట్లు చేయలేదని సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు వార్తలను భక్తులు నమ్మవద్దంటూ టీటీడీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ‘మహాలయ అమావాస్య సందర్భంగా తిరుపతి కపిలతీర్థం ఆలయం బయట ప్రైవేట్ వ్యక్తులు పితృతర్పణాల కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ. ఈక్రమంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్‌ను టీటీడీ ఏర్పాట్లు చేసింది. రద్దీ నేపథ్యంలో భద్రతాపరంగా పటిష్ఠ చర్యలు తీసుకున్నాం. ఎస్పీ వాహనం, పోలీస్ వాహనం రావడంతో తొక్కిసలాట జరిగినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తిరుమలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఇక్కడ తొక్కిసలాట అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొంతమంది టీటీడీని లక్ష్యం చేసుకుని దుష్ప్రచారం చేయడం సరికాదు. టీటీడీ ప్రతిష్ఠను పలుచన చేయడాలని చూడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం. ఇలాంటి వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. టీటీడీపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం’ అంటూ టీటీడీ తన సోషల్ మీడియా ద్వారా పేర్కొంది.

విజ్ఞాన్ వర్సిటీలో 62వ జాతీయ చెస్ చాంపియన్ షిప్ పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

గుంటూరు విద్య, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ మాట్లాడుతూ ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశ్వనాథన్ ఆనంద్, హరికృష్ణ, హంపి, హరిదాసన్, ప్రగ్నానంద లాంటి ప్రతిభావంతులు దేశానికి ఎనలేని కీర్తి తెచ్చారని అశోక్ కొనియాడారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మొదటగా ఒక ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ లాల్‌తమునా, చీఫ్ ఆర్బిటర్ అనంత రామన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.సురేష్, చీఫ్ అడ్వయిజర్ కేవీవీ శర్మ, సెక్రటరీ కే.జగదీష్, గుంటూరు చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ రవీంద్ర రాజు, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్యలంక సముద్రతీరంలో స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు, భక్తులు

సహజసిద్ధ అందాల నెలవంక సూర్యలంక

- బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబవుతున్న తీరం
- మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే..పర్యాటకం పరుగులు
- బీచ్ క్రీడలు, వినోదాన్ని విస్తరిస్తే..ఆంధ్ర గోవానే..
- పర్యాటక అభివృద్ధికి ఎన్నో వసతులిచ్చిన ప్రకృతి..

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎగసి పడే సముద్రపు అలల ఘోషను వింటూ.. ఇసుక తిన్నెలపై గెంతులేయడానికి వయస్సుతో సంబంధం లేకుండా అందరూ ఇష్టపడుతారు. స్వచ్ఛమైన సముద్రపు గాలిని శ్వాసిస్తూ.. తీరం వెంబడి షికారు కొట్టే అనుభవం ఎంతో మధురమైంది. ఆరోగ్యం దృష్ట్యా ఎంతో ప్రాధాన్యం ఉంది. దీంతో తీరం అందాలను ఆస్వాదిం చేందుకు.. ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతారు. ఆధునిక యుగంలో బీచ్ టూరిజం దిన దినాభివృద్ధి చెందుతోంది. మహా నగరాల్లో వాయు, శబ్ద కాలుష్యానికి దూరంగా విశ్రాంతి సమయాన్ని సముద్ర తీరాన గడపాలనే ఉబలాటం ప్రజల్లో పెరిగింది.

రాష్ట్రంలో బీచ్ టూరిజం

రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రాంతాల్లో బీచ్ టూరిజం అభివృద్ధి చెందుతోంది. బారువ, కళింగపట్నం, భీమునిపట్నం, రుషికొండ, విశాఖ, గంగవరం, అల్లవరం, మంగినపూడి, సూర్యలంక, ఓడరేవు, కొత్తపట్నం, మైపాడు వంటి ప్రాంతాలు బీచ్ టూరిజానికి ప్రసిద్ధికెక్కాయి.



ఇసుక తెన్నుల్లో పర్యాటకుల సందడి





అందాల లంక..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం సూర్యలంక బీచ్. ఇది గుంటూరు జిల్లా కేంద్రానికి 48 కిలోమీటర్లు.. బాపట్ల జిల్లా కేంద్రం, పట్టణం నుంచి 8కిలోమీటర్ల దూరంలో ఉంది. బాపట్ల వరకు రైలు సదుపాయం ఉంది. వంద కిలోమీటర్ల దూరంలో గన్నవరం విమానాశ్రయం అందుబాటులో ఉంది. సూర్యలంక తీరంలో బంగాళాఖాతం అర్ధ చంద్రాకారంలో ఆకర్షిస్తుంది. ఇక్కడి పరిసరాలు పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, కలుగజేస్తాయి. పర్యాటకులు సముద్రస్నానానికి ఇష్టపడుతారు. సూర్యలంక తీర ప్రాంతం విశాలంగా, అందంగా, పరిశుభ్రంగా ఉంటుంది.

పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ సందర్శకుల సౌకర్యం కోసం హరితా బీచ్ రిసార్ట్స్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ 30కాటేజీలు ఉన్నాయి. ఈ కాటేజీలో ఉన్నవారికి రాత్రిపూట సముద్రపు అలల హోరు, మేను తాకే చల్లని గాలి.. వింత అనుభూతినిస్తాయి. ఇక్కడ సందర్శకులకు రెస్టారెంట్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. అల్పాహారం, శాఖాహారం, మాంసాహారం ఈ రెస్టారెంట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పర్యాటకుల కోసం జిమ్, మసాజ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది.

బీచ్ క్రీడలకు అనుకూలం

బీచ్ వాలీబాల్ లాంటి క్రీడలకు సూర్యలంక సముద్ర తీరం అనువుగా ఉంటుంది. సముద్రంలో చేపలు పట్టేందుకు మత్స్యకారులు పడవలపై వెళ్లడం, రావడం వంటి దృశ్యాలు కంటికి ఎంతో వింపుగా ఉంటాయి. సూర్యలంకలో సూర్యోదయం దృశ్యం పర్యాటకులకు మరువలేని అనుభూతినిస్తుంది. శని, ఆదివారాలలో బీచ్ రిసార్ట్స్ పర్యాటకులతో సందడిగా ఉంటుంది. వాటర్ స్కూటరింగ్, సర్ఫింగ్‌కు ఇక్కడ సౌకర్యాలు కల్పిస్తే.. సూర్యలంక బీచ్ ఎక్కువ సంఖ్యలో సందర్శకులను ఆకర్షించగలదు. తాగునీరు, విద్యుత్, మురుగునీటి పారుదల, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలతో పాటు.. టెలీఫోన్ వంటి కమ్యూనికేషన్ సౌకర్యాలు సూర్యలంకలో అందుబాటులో ఉన్నాయి. ఇండోర్‌గేమ్స్, ఎంటర్‌టైన్‌మెంట్, బార్, యోగా, ఆయుర్వేదిక్ నేచరోపతి సూర్యలంకలో ఏర్పాటు చేయగలిగితే ఆంధ్రా గోవా కావడంలో ఎటువంటి సందేహం లేదు.

బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబు

ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సూర్యలంక సముద్రతీరంలో ప్రపంచపర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26, 27, 28 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పర్యవేక్షణలో అధికారులు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సారథ్యంలో కూటమి శ్రేణులు ఏర్పాట్లను నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

సజావుగా ఏఎన్‌యూ దూరవిద్య ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కో-ఆర్డినేటర్ వి.వెంకటేశ్వర్లు

ఏఎన్‌యూ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2025-26 ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి పరీక్షలను సజావుగా నిర్వహించామని పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం 10 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగినట్లు ఆయన తెలిపారు. మొత్తం 720 మంది దరఖాస్తు చేసుకోగా 522 మంది హాజరయ్యారని, అందులో ఎంబీఏకు 449 మంది, ఎంసీఏకు 73 మంది పరీక్ష రాశారని వివరించారు. ఎంబీఏలో ఇప్పటికే ఉన్న స్పెషలైజేషన్‌తో పాటు నూతనంగా ఫైనాన్స్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులను ప్రవేశపెట్టాలని విద్యార్థులు కోరినట్లు తెలిపారు. వర్సిటీలోని పరీక్ష కేంద్రాన్ని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, రామచంద్రన్ సందర్శించారు. పరీక్షల ప్రత్యేక పరిశీలకులుగా డాక్టర్ కె. శశిధర్, డాక్టర్ ఎన్.బాబు వ్యవహరించారు. ఫలితాలు సోమవారం సాయంత్రం విడుదల కానున్నాయని తెలిపారు.

భూములిచ్చిన రైతుల.. హక్కులను అధికారులు కాలరాస్తున్నారు



రైతుల సమస్యలు నోట్ చేసుకుంటున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తుళ్లూరు, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): రాజధానికి భూములిచ్చిన రైతుల హక్కులను అధికారులు కాలరాస్తున్నారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ముందు అసైన్డ్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పులు అరిగేలా తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని మండిపడ్డారు. సీఆర్డీఏ అవినీతిమయం అయిపోయిందని ఆరోపించారు. ప్రక్షాళన చేయకపోతే తాము నష్టపోతామని ఎమ్మెల్యేకి స్పష్టం చేశారు. అసైన్డ్ రైతుల సమస్యలు చెప్పాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆదివారం రాయపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు రాజధాని గ్రామాలకు చెందిన అసైన్డ్ రైతులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. వెంకటపాలెం రెవెన్యూలో 62 సెంట్ల ప్లాట్లు ఉమ్మడి మీద ఉంటే.. లంచం తీసుకొని ఒక్కరికే..అది కూడా కోర్టులో ఉన్నా.. డిప్యూటీ కలెక్టర్ రిజిస్ట్రేషన్ చేశారని కురగల్లుకు చెందిన నాగేశ్వరావు సమావేశంలో ఎమ్మెల్యేకి తెలిపారు. సిట్ కేసులున్నాయని కౌలు ఇవ్వడం లేదని, ల్యాండు పూలింగ్‌కి ఇచ్చినా ఇంకా రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలలేదని ఉద్దండ్రాయునిపాలెం, తాళ్లాయపాలెం లంకకు చెందిన అసైన్డ్ రైతులు గోడు వెల్లబోసకున్నారు. 60 సెంట్లు తమ అసైన్డ్ భూమి 1, 4, 5, కేటగిరిలో ఉందని ప్లాట్లు కేటాయించలేదని ఉద్దండ్రాయునిపాలేనికి చెందిన పులి ప్రభాకరరావు చెప్పుకొచ్చారు. దేవదాయ భూములలో ప్లాట్లు వచ్చాయని..మార్చమంటే ఇదిగో అదిగో అంటూ తిప్పుతున్నారని.. ఆన్‌లైన్‌లో ఎక్కలేదు ప్లాట్లు కేటాయించలేమంటున్నారని.. ఇలా లంచాల కోసం అనేక రకాల సమస్యలు అధికారులు పరిష్కరంచడం లేదని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు నివేదించారు. రాజధాని గ్రామాల్లో తాగు నీరు, ఇతర మౌలిక వసతులు సరిగా లేవని సమావేశంలో రైతులు ఎమ్మెల్యేకి తెలిపారు. అసైన్డ్ రైతుల సమస్యలన్నిటిని ఎమ్మెల్యే నోట్ చేసుకున్నారు. పరిష్కారానికి నడుం బిగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజధాని గ్రామాలలో మౌలిక వసతుల కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని.. రెండు మూడు నెలల్లో పనులు మొదలు పెడతారని తెలిపారు. అప్పటి దాక ఓర్పు పట్టాలని సూచించారు. సమస్యలుంటే నేరుగా తనను కలవాలని సూచించారు. అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఎన్ -12 రోడ్డు కింద పోయే బాధితులకు మెరుగైన ప్యాకేజీ కోసం జీఓ జారీ చేయటం జరిగిందని.. అందులో ఏదైనా అన్యాయం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికారులు వైఫల్యం చెందారని, రాజధాని రైతుల విషయంలో తప్పు చేస్తే ఇంటికి పంపుతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. తన దగ్గరా పరిష్కారం కాని సమస్యలుంటే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఇక్కడ సమస్యలపై అవగాహన ఉన్న, గతంలో పని చేసిన అధికారులను మళ్లీ సీఆర్డీఏలో నియమిస్తే సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే అవకాశం ఉండవచ్చని కొంత మంది రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.



ఇంద్రకీలాద్రికి దసరా శోభ

నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

- ఈఏడాది 20 లక్షలమంది భక్తులు వస్తారని అంచనా
- 29న దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు

విజయవాడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి అమ్మవారికి స్నపనాది క్రతువు నిర్వహిస్తారు. తొలిరోజు అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిస్తారు. ఉదయం 8-8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ ఏడాది దేశం నలుమూలల నుంచి ఉత్సవాలకు 20 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ప్రొటోకాల్ జాబితాలో ఉన్న వీఐపీల కోసం స్లాట్ విధానాన్ని తీసుకొచ్చారు. ఉదయం 7-9, మధ్యాహ్నం 3-5 గంటల వరకు కల్పిస్తారు. ఈ ఏడాది భక్తుల కోసం 20 లక్షల లడ్డూలను సిద్ధం చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల కారణంగా ఇంద్రకీలాద్రి విద్యుత్ వెలుగుల్లో దేదీప్యమానంగా వెలుగుతోంది. 29వ తేదీ మూలానక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిస్తారు. ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

శరన్నవరాత్రులు ముగిసే వరకు అమలు

విజయవాడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై సోమవారం నుంచి ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రి మహోత్సవాల కారణంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపులు విధించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్టు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు.

- హైదరాబాద్-విజయవాడ-హైదరాబాద్-విశాఖపట్నం మార్గంలో రాకపోకలు సాగించే భారీ వాహనాలు నల్లకుంట వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి చిన్నఅవుటపల్లి వద్ద దిగి హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలి. విశాఖ నుంచి వాహనాలు చిన్నఅవుటపల్లి వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి నల్లకుంట వద్ద దిగి హైదరాబాద్ మార్గంలోకి వెళ్లాలి.
- హైదరాబాద్ - మచిలీపట్నం-హైదరాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు నల్లకుంట వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి చిన్న అవుటపల్లి వద్ద దిగాలి. కేసరపల్లి మీదుగా మచిలీపట్నం చేరుకోవాలి. ఇటు నుంచి వెళ్లే వాహనాలు కేసరపల్లి వద్ద నుంచి చిన్నఅవుటపల్లి వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కాలి.
- హైదరాబాద్-చెన్నై-హైదరాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు నార్కట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల మీదుగా గుంటూరు చేరుకుని అక్కడి నుంచి చెన్నై వెళ్లాలి. చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాలి.
- చెన్నై-విశాఖపట్నం-చెన్నై మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు ఒంగోలు, త్రోవగుంట, చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా వెళ్లాలి. విశాఖ నుంచి చెన్నై వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాలి.

నేటి నుంచి శ్రీశైలంలో దసరా మహోత్సవాలు



శ్రీశైలం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా శ్రీశైల క్షేత్రంలో సోమవారం నుంచి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 2వ తేదీ వరకు ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలో యాగశాల ప్రవేశం చేసి గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, కంకణపూజ, కంకణధారణ తదితర పూజలు నిర్వహించనున్నారు. భ్రమరాంబికాదేవి అమ్మవారు సోమవారం శైలపుత్రి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. స్వామి, అమ్మవార్లకు భృంగి వాహన సేవ నిర్వహించనున్నారు.

ఉత్తరాంధ్రకు వాయు'గండం'

- పిడుగులతో భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక
- బెజవాడలో 13 సెంటీమీటర్ల వర్షం.. నేడు ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

విశాఖపట్నం/అమరావతి, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రకు వాయుగుండం పొంచి ఉంది. ఈ నెల 26న వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం 27న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా ప్రాంతాలకు ఎక్కువగా ఉంటుందని, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోమవారం ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీంతో సోమ, మంగళవారాల్లో ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 25న తూర్పుమధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. మూడు రోజుల వ్యవధిలో ఏర్పడనున్న రెండు అల్పపీడనాల ప్రభావంతో ఈనెల 24 నుంచి 27 వరకు కోస్తా, రాయలసీమలో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మరోవైపు, కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులు, ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. విజయవాడ సింగ్‌నగర్‌లో 13, చిత్తూరు జిల్లాలోని కాగితలో 8.3, ఏలూరు జిల్లా కాకర్లమూడిలో 8, ప్రకాశం జిల్లా సింగరాయకొండలో 6.9, చిత్తూరులోని యాదమర్రిలో 6.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు, ఒకట్రెండుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని నిపుణుడొకరు తెలిపారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



కప్పస్తంభం వద్ద జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

సింహాచలం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సింహాచలంలోని వరాహలక్ష్మీనృసింహస్వామిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర నాథ్‌రాయ్ దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. న్యాయమూర్తి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని, బేడామండప ప్రదక్షిణ చేసిన అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు తరువాత పండితులు ఆశీర్వచనాలీయగా, ఈఓ శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను జ్ఞాపికగా అందజేశారు.

నేటి నుంచి విశాఖలో 28వ జాతీయ ఈ గవర్నెన్స్ కాన్ఫరెన్స్

- ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ అమలుతీరు బాగుంది
- కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి

విశాఖపట్నం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): విశాఖ వేదికగా 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ కాన్ఫరెన్స్‌ను ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్టు కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి వి.శ్రీనివాస్ వెల్లడించారు. విశాఖలో ఆదివారం మాట్లాడుతూ.. వికసిత్ భారత్, సివిల్ సర్వీసెస్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో సదస్సు ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభిస్తారన్నారు. ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ అమలుతీరు బాగుందని, ప్రస్తుతం 738 రకాలు సేవలు అందిస్తున్నారని, దీనిని దేశంలోనే అత్యుత్తమ మోడల్‌గా అభివర్ణించారు. విశాఖ డిక్లరేషన్‌లో దీనిని భాగం చేసి దేశమంతా అమలు చేసేందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 200 మందికిపైగా ప్రతినిధులు సదస్సులో పాల్గొంటారన్నారు. అత్యుత్తమ కార్యక్రమాలు నిర్వహించిన వారికి ఈ గవర్నెన్స్- 2025 అవార్డులు అందిస్తామన్నారు.

కూటమి నేతలపై అనుచిత పోస్టులు

- వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త అరెస్టు



వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌తో అంజాద్ ఖాన్ (ఫైల్)

పుట్టపర్తిరూరల్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం వెల్లడించారు. కదిరి పట్టణానికి చెంది న కౌలేపల్లి అంజాద్‌ఖాన్ అలియాస్ మెగా అంజాద్ వైసీపీ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తుండేవాడు. రెండ్రోజుల క్రితం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై అనుచిత పోస్టులు పెట్టడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు.

27లోపు డిమాండ్లు పరిష్కరించాలి

- లేదంటే పెన్షన్ పంపిణీని నిలిపేస్తాం
- ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ

పెనమలూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఈనెల 27 లోపు తమ డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్చలకు పిలవని పక్షంలో అక్టోబరు 1 నుంచి పెన్షన్ పంపిణీని నిలుపుదల చేసేందుకు వెనుకాడబోమని ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ హెచ్చరించింది. పోరంకిలో ఆదివారం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బగ్గా జగదీష్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో కలెక్టర్లకు, ఇతర అధికారులకు జేఏసీ తరఫున నోటీసులు అందజేస్తామన్నా రు. 26, 27 తేదీల్లో ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న అఫిషియల్ వాట్సాప్ గ్రూపుల నుంచి ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా వైదొలుగుతారన్నారు. 28న రాయలసీమ వేదికగా కర్నూలు జిల్లాలో ప్రాంతీయ సమావేశం ఏర్పాటుచేసి తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని తెలిపారు.

తిరుమలేశుడి బ్రహ్మోత్సవాలకు రేపు అంకురార్పణ

- ఎల్లుండి ధ్వజారోహణంతో ఉత్సవాలు ఆరంభం

తిరుమల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల బ్రహ్మోత్సవాలను ప్రారంభించడానికి మంగళవారం అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం ఆలయంలో సేనాధిపతిని అలంకరించి విశేష సమర్పణ గావిస్తారు. అనంతరం తిరుచ్చిపై ఆశీనులు చేస్తారు. రాత్రి ఏడు గంటలకు ఆలయం నుంచి బయల్దేరి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. తర్వాత ఆలయానికి చేరుకున్న అనంతరం రంగనాయకమండపంలో ఆస్థానం జరుగుతుంది. యాగశాలలో అర్చకస్వాములు ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ(బీజవాపం) కార్యక్రమం నిర్వహిస్తారు. 24వ తేదీన ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభవుతాయి.

తప్పుడు వార్తలను నమ్మకండి

- కపిలతీర్థంలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదు: టీటీడీ

తిరుమల, సెప్టెంబరు21(ఆంధ్రజ్యోతి): తిరుమలలో తొక్కిసలాట జరిగిందని, కపిలతీర్థంలో ఏర్పాట్లు చేయలేదని సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు వార్తలను భక్తులు నమ్మవద్దంటూ టీటీడీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. 'మహాలయ అమావాస్య సందర్భంగా తిరుపతి కపిలతీర్థం ఆలయం బయట ప్రైవేట్ వ్యక్తులు పితృతర్పణాల కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ. ఈక్రమంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్‌ను టీటీడీ ఏర్పాట్లు చేసింది. రద్దీ నేపథ్యంలో భద్రతాపరంగా పటిష్ట చర్యలు తీసుకున్నాం. ఎస్పీ వాహనం, పోలీస్ వాహనం రావడంతో తొక్కిసలాట జరిగినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తిరుమలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఇక్కడ తొక్కిసలాట అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొంతమంది టీటీడీని లక్ష్యం చేసుకుని దుష్ప్రచారం చేయడం సరికాదు. టీటీడీ ప్రతిష్ఠను పలుచన చేయడాలని చూడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం. ఇలాంటి వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. టీటీడీపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అంటూ టీటీడీ తన సోషల్ మీడియా ద్వారా పేర్కొంది.

విజ్ఞాన్ వర్సిటీలో 62వ జాతీయ చెస్ చాంపియన్ షిప్ పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

గుంటూరు విద్య, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ మాట్లాడుతూ ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశ్వనాథన్ ఆనంద్, హరికృష్ణ, హంపి, హరిదాసన్, ప్రగ్యానంద లాంటి ప్రతిభావంతులు దేశానికి ఎనలేని కీర్తి తెచ్చారని అశోక్ కొనియాడారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మొదటగా ఒక ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ లాల్‌తమునా, చీఫ్ ఆర్బిటర్ అనంత రామన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.సురేష్, చీఫ్ అడ్వయిజర్ కేవీవీ శర్మ, సెక్రటరీ కే.జగదీష్, గుంటూరు చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ రవీంద్ర రాజు, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్యలంక సముద్రతీరంలో స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు, భక్తులు

సహజసిద్ధ అందాల నెలవంక సూర్యలంక

- బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబవుతున్న తీరం
- మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే..పర్యాటకం పరుగులు
- బీచ్ క్రీడలు, వినోదాన్ని విస్తరిస్తే..ఆంధ్ర గోవానే..
- పర్యాటక అభివృద్ధికి ఎన్నో వసతులిచ్చిన ప్రకృతి..

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎగసి పడే సముద్రపు అలల ఘోషను వింటూ.. ఇసుక తిన్నెలపై గెంతులేయడానికి వయస్సుతో సంబంధం లేకుండా అందరూ ఇష్టపడుతారు. స్వచ్ఛమైన సముద్రపు గాలిని శ్వాసిస్తూ.. తీరం వెంబడి షికారు కొట్టే అనుభవం ఎంతో మధురమైంది. ఆరోగ్య దృష్ట్యా ఎంతో ప్రాధాన్యం ఉంది. దీంతో తీరం అందాలను ఆస్వాదించేందుకు.. ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతారు. ఆధునిక యుగంలో బీచ్ టూరిజం దినదినాభివృద్ధి చెందుతోంది. మహా నగరాల్లో వాయు, శబ్ద కాలుష్యానికి దూరంగా విశ్రాంతి సమయాన్ని సముద్ర తీరాన గడపాలనే ఉబలాటం ప్రజల్లో పెరిగింది.

రాష్ట్రంలో బీచ్ టూరిజం

రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రాంతాల్లో బీచ్ టూరిజం అభివృద్ధి చెందుతోంది. బారువ, కళింగపట్నం, భీమునిపట్నం, రుషికొండ, విశాఖ, గంగవరం, అల్లవరం, మంగినపూడి, సూర్యలంక, ఓడరేవు, కొత్తపట్నం, మైపాడు వంటి ప్రాంతాలు బీచ్ టూరిజానికి ప్ర





ఇసుక తెన్నుల్లో పర్యాటకుల సందడి



అందాల లంక..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం సూర్యలంక బీచ్. ఇది గుంటూరు జిల్లా కేంద్రానికి 48 కిలోమీటర్లు.. బాపట్ల జిల్లా కేంద్రం, పట్టణం నుంచి 8కిలోమీటర్ల దూరంలో ఉంది. బాపట్ల వరకు రైలు సదుపాయం ఉంది. వంద కిలోమీటర్ల దూరంలో గన్నవరం విమానాశ్రయం అందుబాటులో ఉంది. సూర్యలంక తీరంలో బంగాళాఖాతం అర్ధ చంద్రాకారంలో ఆకర్షిస్తుంది. ఇక్కడి పరిసరాలు పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, కలుగజేస్తాయి. పర్యాటకులు సముద్రస్నానానికి ఇష్టపడుతారు. సూర్యలంక తీర ప్రాంతం విశాలంగా, అందంగా, పరిశుభ్రంగా ఉంటుంది.

పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ సందర్శకుల సౌకర్యం కోసం హరితా బీచ్ రిసార్ట్స్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ 30కాటేజీలు ఉన్నాయి. ఈ కాటేజీలో ఉన్నవారికి రాత్రిపూట సముద్రపు అలల హోరు, మేను తాకే చల్లని గాలి.. వింత అనుభూతినిస్తాయి. ఇక్కడ సందర్శకులకు రెస్టారెంట్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. అల్పాహారం, శాఖాహారం, మాంసాహారం ఈ రెస్టారెంట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవపల్‌మెంట్ కార్పొరేషన్ పర్యాటకుల కోసం జిమ్, మసాజ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది.

బీచ్ క్రీడలకు అనుకూలం

బీచ్ వాలీబాల్ లాంటి క్రీడలకు సూర్యలంక సముద్ర తీరం అనువుగా ఉంటుంది. సముద్రంలో చేపలు పట్టేందుకు మత్స్యకారులు పడవలపై వెళ్లడం, రావడం వంటి దృశ్యాలు కంటికి ఎంతో వింపుగా ఉంటాయి. సూర్యలంకలో సూర్యోదయం దృశ్యం పర్యాటకులకు మరువలేని అనుభూతినిస్తుంది. శని, ఆదివారాలలో బీచ్ రిసార్ట్స్ పర్యాటకులతో సందడిగా ఉంటుంది. వాటర్ స్కూటరింగ్, సర్ఫింగ్‌కు ఇక్కడ సౌకర్యాలు కల్పిస్తే.. సూర్యలంక బీచ్ ఎక్కువ సంఖ్యలో సందర్శకులను ఆకర్షించగలదు. తాగునీరు, విద్యుత్, మురుగునీటి పారుదల, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలతో పాటు.. టెలిఫోన్ వంటి కమ్యూనికేషన్ సౌకర్యాలు సూర్యలంకలో అందుబాటులో ఉన్నాయి. ఇండోర్‌గేమ్స్, ఎంటర్‌టైన్‌మెంట్, బార్, యోగా, ఆయుర్వేదిక్ నేచరోపతి సూర్యలంకలో ఏర్పాటు చేయగలిగితే ఆంధ్రా గోవా కావడంంలో ఎటువంటి సందేహం లేదు.

బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబు

ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సూర్యలంక సముద్రతీరంలో ప్రపంచపర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26, 27, 28 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పర్యవేక్షణలో అధికారులు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సారథ్యంలో కూటమి శ్రేణులు ఏర్పాట్లను నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

మహిళా సాధికారత చేతల్లో చూపాలి



మాట్లాడుతున్న శ్రీనివాసులు

పొదిలి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారత మాటల్లోకాదు చేతుల్లో చూపాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు చెప్పారు. ఆదివారం సాయిబాలాజీ కల్యాణమండపంలో జరిగిన జిల్లా మహిళా ఉపాధ్యాయ చైతన్య సదస్సు జిల్లా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతపై నాటి నుంచి నేటి వరకు పాలకులు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. ఉపాధ్యాయులు, యూటీఎఫ్ కార్యకర్తలు పాఠశాలలకు వెళ్లినప్పుడు కుల, మత భేదం లేకుండా మంచి బోధన అందించాలని కోరారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం 11వ పీఆర్సీ, డీఏ బకాయిలు, సరెండర్ లీవ్‌లు, ఏపీజీఎల్ఐ, జడ్పీపీఎఫ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు గ్రాట్యుటీ బకాయిల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా చిన్నబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌హై, ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, గౌరవ అధ్యక్షుడు రవి, రామిరెడ్డి, చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి బాలవెంకటేశ్వర్లు, బుజ్జిబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మూసివేత

ఒంగోలు విద్య, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయనందుకు నిరసనగా సోమవారం నుంచి ప్రైవేటు డిగ్రీ కళాశాలలను మూసివేయాలని కళాశాలల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఏపీ ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తికి, ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబులకు వినతిపత్రాలను అందజేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కే గుండారెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి పి.పెద్దిరాజు, జిల్లా అధ్యక్షుడు రాంబాబులు తెలిపారు. ఏకేయూ పరిధిలోని 88 ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు గత 15నెలలుగా ఫీజురీయింబర్స్‌మెంట్ సుమారు రూ.100 కోట్ల బకాయి ఉంది. వీటి పరిధిలోని కళాశాలల్లో సుమారు 27వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో అధ్యాపకులకు జీతాలు కళాశాలల నిర్వహణ భారంగా మారిందన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు ఆంజనేయులు మృతి

నాగులుప్పలపాడు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు గోగినేని ఆంజనేయులు(80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి ఆంజనేయులు పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా, సొసైటీ చైర్మన్‌గా,మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.ఆయన మృతి పట్ల వివిధ గ్రామాల టీడీపీ నాయకులు తమ సంతాపం వ్యక్తం చేశారు. నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని గ్రామ పార్టీ అధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.

సూర్యఘర్.. జాప్యం

(5వ పేజీ తరువాయి)

ఆశించిన స్థాయిలో ఆదరణ కానరావడంలేదు. ఇప్పటి వరకు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సూర్యఘర్ పథకానికి సంబంధించి 1,16,174 దరఖాస్తులను విద్యుత్ అధికారులు ఆమోదించారు. ఇందులో ఇప్పటి వరకు మూడు జిల్లాల్లో కలిపి 5,909 యూనిట్లు మాత్రమే ఏర్పాటు చేశారంటే అధికారుల నిర్లక్ష్యం ఏవిధంగా ఉందో తెలుసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితం, డ్వాక్రా సంఘ సభ్యులకు ప్రాధాన్యం ఇచ్చినా ఫలితం అంతంత మాత్రంగానే ఉంది. డాబా ఇళ్లు లేకపోయినా.. ఖాళీ స్థలాల్లోనూ సోలారు ప్యానల్స్ ఏర్పాటు చేసుకోండని కోరుతున్నా వినియోగదారులు ముందుకు రావడంలేదు.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అంతంతే..

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుపై ఇప్పటికే సర్వే నిర్వహించారు. అయితే సౌరశక్తి యూనిట్ల ఏర్పాటు నామమాత్రంగా కూడా లేదు. ఆయా కార్యాలయాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలున్నాయి.

అవీ..ఇవీ..

శింగరకొండలో దశ సహస్ర కదళీఫలార్చన


అరటి పండ్లతో అలంకరణతో ప్రసన్నాంజనేయస్వామి

అద్దంకి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమవాస్య సందర్భంగా ఆదివారం పదివేల అరటిపండ్లతో దశసహస్ర కదళీఫలార్చన నిర్వహించారు. ఉదయం నిత్యపూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు హరి శంకరావధాని, ప్రధాన పూజారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పూజ నిర్వహించి, అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

పర్యావరణ పరిరక్షణకు వాకర్స్ కృషి

● వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివరామప్రసాద్



ప్రశంసాపత్రాలు అందిస్తున్న గవర్నర్ శివరామప్రసాద్

చీరాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు వాకర్స్ విశేషంగా కృషి చేయాలని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 203 గవర్నర్ పెద్ది శివరామప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం అసోసియేషన్ సేవా కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే నెలవారీ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లాస్టిక్ రహిత చీరాలగా సభ్యులు కృషి చేయాలని కోరారు. అలాగే సంస్థకు శ్రీనివాసరావు, ఇస్తర్ల స్మృతి చెరో రూ.10 వేలు ఫండ్ అందజేశారు. వారికి అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ సీతారామయ్య, 2026 డిస్ట్రిక్ట్ గవర్నర్ బలరామయ్య, మురళీ మోహన్‌రావు, శ్రీమన్నారాయణ, రమణయ్య, పోలుదాసు రామకృష్ణ, గురు ప్రసాద్, డా.బాబురవు, సుభాషిణీ, వలివేటి మురళీకృష్ణ, రమేష్, నిత్యానంద లాల్ వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

నాగులచెరువు శుభ్రం



కలుషిత నీటిని బయటకు పంపేందుకు కట్ట తవ్వుతున్న ఎక్స్‌కవేటర్

ఇంకొల్లు, సెప్టెంబరు 21, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు నాగులచెరువులోని నీరు ఇటీవల కలుషితమై చేపలు మృతి చెంది దుర్వాసన వస్తోంది. దీంతో పంచాయతీ అధికారులు పటిక చల్లి కొంతమేరకు నీటిని శుభ్రపరిచే దిశగా చర్యలు చేపట్టారు. అయినా పూర్తి స్థాయిలో చెరువులో నీరుశుభ్రం కాకపోవడంతో దక్షిణం వైపు ఉన్న చెరువులో నీటిని బయటకు పంపే పనులు ఆదివారం అధికారులు చేపట్టారు. దీంతో తాత్కాలికంగా గ్రామానికి నీటి సరఫరా సమస్య తలెత్తకుండా ఉత్తరం వైపు ఉన్న చెరువు నీటిని సరఫరా జరిగేలా చేస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి అడ్డగడ్డ వెంకటేశ్వర్లు తెలిపారు. దక్షిణం వైపు చెరువులోని నీటిని పూర్తిస్థాయిలో బయటకు పంపి చెరువులో ఉన్న పేరుడును తొలగించిన అనంతరం కొత్త సాగర్ జలాలతో చెరువు నింపుతామన్నారు. కొన్నేళ్లుగా చెరువు నీరును బయటకు పంపే తూము పూడిపోవడంతో ఆదివారం నీటిని బయటకు పంపేందుకు ఎక్స్‌కవేటర్‌తో పనులు చేట్టి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు.

ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

మార్టూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రైతుసంఘం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డులో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఏవో లావణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి లాంపాం నుంచి, దర్శి నుండి పలువురు శాస్త్రవేత్తలు విచ్చేస్తున్నారని, మండలంలోని రైతులు ఈ సమావేశానికి హాజరుకావాలని లావణ్య తన ప్రకటనలో కోరారు.

మొక్కలతో స్వచ్ఛమైన వాతావరణం



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

చీరాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మొక్కలు పెంపకంతో కాలుష్యంలేని స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ డా.డి.జ్యోతిస్వరూప్, కన్వీనర్ ఎస్కే మీరావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రులకు మంత్రి రవికుమార్‌కు ఆహ్వానం

అద్దంకిటౌన్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): అద్దంకిలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి 54వ శరన్నవరాత్రులకు హాజరుకాలని కోరుతూ ఆదివారం దేవస్థానం పాలకవర్గం సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి ఆ హ్వాన పత్రికను ఆ యనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకవర్గం అధ్యక్షుడు ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు లక్ష్మి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరవపల్లి హనుమంతరావు, ఉపాధ్యాక్షుడు గార్లపాటి శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు, కరిచేటి వెంకటసుబ్బారావు, తదితరులు ఉన్నారు.

కుసుమకుమారిని విధులలోకి తీసుకోవాలి

అద్దంకిటౌన్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం డిపో కండక్టర్ కుసుమకుమారిని విధులలోకి తీసుకోవాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం. కుమార్, పి. తిరుపతిరెడ్డి లు డిమాండ్ చేశారు. డ్యూటీలో తాము ఎదుర్కోంటున్న సమస్యలను చిన్న వీడియోలో లేవనెత్తడంతో చర్యలు తీసుకోవడం తగదన్నారు.

శరన్నవరాత్రులకు సన్నద్ధం

● ముస్తాబైన పలు ఆలయాలు ● అద్దంకి వాసవీ అమ్మవారి ఆలయంలో నవరాత్రి పుస్తకాల ఆవిష్కరణ


అద్దంకిలో శరన్నవరాత్రి ఆహ్వాన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు


విద్యుత్ దీపాల వెలుగుల్లో పర్చూరులోని వాసవీ అమ్మవారి ఆలయం

అద్దంకి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు పలు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పట్టణంలోని చక్రసహిత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో సోమవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. శరన్నవరాత్రుల ఉత్సవాల ఆహ్వాన పుస్తకాన్ని ఆదివారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వరరావు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు, చుండూరి మురళీసుధాకర్, గార్లపాటి శ్రీనివాసరావు, కృష్ణసుభాన్, భోజనపల్లి సత్యనారాయణ, కురిచేటి వెంకటసుబ్బారావు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం గుండ్లకమ్మ నది నుంచి 108 మహిళలతో కళశాలతో జలాన్ని తీసుకొని దేవాలయం కు తీసుకువస్తారన్నారు. అక్టోబరు 2వ తేదీ వరకు శరన్నవ రాత్రుల ఉత్సవాలు జరుగుతాయన్నారు. 4వ తేదీ అద్దంకి పట్టణంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తారన్నారు. శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అద్దంకి పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి అమ్మవారి దేవాలయం వరకు విద్యుత్ దీపాలతో స్వాగత ద్వారాలు, దేవతామూర్తుల ఫోటోలు ఏర్పాటు చేశారు.

చినగంజాం : నేటి నుంచి నిర్వహించే దసరా శరన్నవరాత్రులకు మండల పరిధిలోని ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. చినగంజాంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి మందిరం, భవానీపురం, రైల్వే సెంటర్‌లోని విజయ కనకదుర్గాభవాని అమ్మవారి దేవస్థానం, సోపిరాల గ్రామంలోని లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి దేవస్థానం, కడవకుదురు గ్రామంలోని గంగా పార్వతి సమేత గోఖర్లేశ్వరస్వామి దేవాలయం, సంతరావూరు, గొనసపూడి, రాజుబంగారుపాలెం, పెదగంజాం, చింతగుంపల్లి, పల్లెపాలెం తదితర గ్రామాల్లో సోమవారం నుండి అక్టోబరు 2 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చనలు, కోలటాలు, భజనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఒక్కో రోజు ఒక్కో అలంకారంతో అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

శ్రీమహాలక్ష్మమ్మ అమ్మకు పసుపు పూజా

వేటపాలెం (చీరాల) : వేటపాలెం మండలం అనుమల్లిపేట శ్రీమహాలక్ష్మమ్మ చెట్టువద్ద భక్తులు ఘనంగా పసుపు పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ బతుకమ్మతల్లి ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అలంకరించి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మీ, అనంత లక్ష్మీ, తులసీ, భారతీ, పార్వతీ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన ఆలయాలు

పర్చూరు : నేటి నుంచి నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. ఆలయాలను శుభ్రపరిచి, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. మండలంలోని చెరుకూరు శ్రీ త్రివిక్రమ అగస్త్రేశ్వర ఆలయం, పర్చూరులోని శ్రీఅద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయం, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి, అడుసుమల్లి, నాగులపాలెం, ఉప్పుటూరు, వీరన్నపాలెం, నూతలపాడు తదితర గ్రామాల్లోని ఆలయాలను వేడుకలకు సిద్ధం చేస్తున్నారు.

విద్యుత్‌దీపాలతో ఆలయాలు ముస్తాబు

పంగులూరు: శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలు ఆలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. పంగులూరులో స్వయంభూగా వెలసిన శ్రీ పార్వతీ సమేత శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయంలో 22న సోమవారం నుంచి అక్టోబరు 2 వరకు శ్రీదేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి విఘ్నేశ్వరపూజ, స్వామి వారికి పంచామృత విశేషద్రవ్యములతో అభిషేక కార్యక్రమం, అమ్మవారికి ఖడ్గమాలార్చన అష్టోత్తరము జరుగుతుందని అర్చకస్వామి చందలూరి సునీల్ తెలిపారు.సాయంత్రం 6గంటల నుండి లలిత సహస్ర నామం పారాయణం, కుంకుమార్చనపూజ నిర్వహించి మంగళహారతి తీర్థప్రసాద వినియోగం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేటి నుంచి భావనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు


విశేష అలంకరణలో స్వామివారు

చినగంజాం సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : స్థానిక భూసమేత భావనారాయణస్వామి దేవస్థాన 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు దేవదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఉదయం 7.30 గంటలకు శ్రీవారికి, అమ్మవార్లకు స్నపన, రాత్రి 7గంటలకు అంకురారోపణతో కార్యక్రమం ప్రారంభం కానుంది. 23న ఉదయం 8 గంటలకు అగ్నిప్రతిష్ఠాపన, నిత్యహోమం, 9గంటలకు గ్రామ బలిహరణ, 9.30 గంటలకు ధ్వజారోహణ, 10 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం, రాత్రి 7గంటలకు శేష వాహనంపై గ్రామోత్సవం, కోలాట ప్రదర్శన నిర్వహించనున్నారు. ప్రతిరోజు వివిధ పూజలతో పాటు, సాయంత్రం వాహన సేవ నిర్వహించనున్నారు. 24న హనుమద్వాహనం, 25న గజవాహనంపై శ్రీవారి గ్రామోత్సవం, రాత్రి 8 గంటలకు ఎదుర్కోల, శ్రీవారి కళ్యాణం నిర్వహించ నున్నారు. 26న సాయంత్రం 4గంటలకు రథోత్సవం, 27న వసంతోత్సవం, అశ్వ వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం చక్రస్నానం, 28న స్వామి వారి పల్లకి ఉత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు శ్రీవారి ఊంజల్ సేవ, ద్వాదశ ప్రదక్షిణలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవాదళ్ సభ్యులు తెలిపారు.

పారిశ్రామిక రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఎన్‌టీఆర్ ఆటోనగర్ పారిశ్రామికవేత్తల సర్వసభ్య సమావేశం


సమావేశంలో ఆటోనగర్ కమిటీ ప్రతినిధులు

ఈపూరుపాలెం(చీరాల), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పారిశ్రామిక రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఈపూరుపాలెం ఎన్టీఆర్ ఆటోనగర్ అసోసియేషన్ స్థలాల కొనుగోలు దారులు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆటోనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో నగర్‌లో ఇండస్ట్రియల్స్ ఏర్పాటుతో వేల మందికి ఉపాధి అవకాశాలు అందుతాయని వివరించారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కొనుగోలుకు, వినియోగ సమయంలో విద్యుత్ రాయితీలు, బ్యాంకు రుణాలు వంటివి సులభతరం చేసినట్లు చెప్పారు. ఏపీఐఐసీ స్పష్టమైన మార్గాలతో నిర్వహణ సాగిస్తున్నట్లు వివరించారు. అలాగే అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా రామరాజు, సెక్రటరీగా శ్యాంప్రసాద్, ఉపాధ్యాక్షులు గోవింద్, కోశాధికారిగా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా హనుమంతురావు, తదితర సభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో రెండు రాష్ట్రాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

అధ్వానంగా పర్చూరు- నాగులపాలెం రహదారి


గోతులతో నిండిన రహదారి

పర్చూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న పర్చూరు-నాగులుపాలెం రోడ్డు అధ్వానంగా తయారైంది. పెద్ద పెద్ద గుంతలతో ఈ రోడ్డు నిండి ఉంది. ఈ రోడ్డు అభివృద్ధి తమ పని కాదని వివిధ శాఖల అధికారులు వ్యవహరిస్తున్నారు. పర్చూరు ఆర్‌టీసీ బస్టాండ్‌కు సమీపంలోని ఈ రోడ్డులో నిత్యం ప్రభుత్వ వాహనాలు ప్రయాణిస్తునే ఉంటాయి. కొత్త రోడ్డు సంగతి పక్కన పెడితే కనీసం గుంతలు అభివృద్ధి చేస్తున్న దాఖలాలు కూడా కనిపించడం లేదు. దీంతో గుంతల్లో నీరు నిండుతోంది. ఇది గుర్తించలేని వాహన దారులు ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు చేయించాలని వాహన దారులు, ప్రజలు కోరుతున్నారు.

శిలాఫలకం పునర్నిర్మించక పోవడంపై ఫిర్యాదు


ధ్వంసమైన శిలాఫలకం

అద్దంకి, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేలమూరిపాడు ఎస్సీ కాలనీ లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా 2017 సంవత్సరంగా నాటి ఎమ్మెల్యే రవికుమార్ ఆవిష్కరించిన శిలాఫలకం 6నెలల క్రితం సీసీ డ్రైన్ నిర్మాణ సమయంలో ధ్వంసమైంది. అప్పట్లోనే ఎస్సీ కాలనీ వాసులు ప్రశ్నించగా డ్రైన్ల నిర్మాణం చేసే కాంట్రాక్టర్‌తో ధ్వంసమైన శిలాఫలకం పునర్నిర్మాణం చేయిస్తామని అంగీకరించారు. అయితే సైడ్‌డ్రైన్ల నిర్మాణ పనులు పూర్తయినా ఇంకా నిర్మించలేదని, కాలనీవాసులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయమై మండలస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయగా తొలుత పునఃనిర్మాణం చేయిస్తామని చెప్పి, ప్రస్తుతం పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి అంజయ్య ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ధ్వంసమైన శిలాఫలకం స్థానంలో కొత్తది ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు. అంతర్గత విభేదాలతోనే పునఃనిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

కామేపల్లిలో వృద్ధుడు అదృశ్యం

సంతమాగులూరు సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన కొణిదెన కొండలు అదృశ్యం కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఆచూకీ తెలియకపోవటంతో, ఆదివారము స్థానిక పోలీస్ స్టేషన్లో కొడుకు బ్రహ్మలు ఫిర్యాదు చేసాడు. అతని యొక్క ఆచూకీ తెలిసినవారు స్థానిక ఎస్సై నెంబర్ 9121102168 కు ఫోన్ చేసి ఆచూకీ తెలపాలని కోరారు.

నేడు మంత్రి రవికుమార్ పర్యటన

అద్దంకిటౌన్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌యం డోలా సువర్ణ పద్మావతి ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం 1.30కి జరుగుతుందని, కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామితో కలిసి పాల్గొనున్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల, గోరకాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు.

సీఐటీయూ నూతన కమిటీ ఎన్నిక

అద్దంకిటౌన్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ నూతన కమిటిని అద్దంకిలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఎన్నుకున్నారు. తంగిరాల వెంకటేశ్వర్లు కన్వీనర్‌గా తిరుపతిరెడ్డి కో కన్వీనర్‌గా, సామియేలు, ఆదాం, శారద, కోటేశ్వరమ్మ భాషా తదితరులుతో కూడిన 12 మంది సభ్యులతో మహాసభ నూతన కమిటిని ఎన్నుకుంది. మహాసభకు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు

చెరువులను తలపిస్తున్న నేలవంతెనలు


చెన్నుపల్లి కొండాయపాలెం వద్ద నేలచప్టాపై ప్రవహిస్తున్న నీరు

బల్లికురవ, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలుగ్రామాలలో గత మూడు రోజులనుండి కురుస్తున్న భారీ వర్షాలతో పలు వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. రోడ్లన్నీ జలమయమయ్యాయి. చెన్నుపల్లి కొండాయపాలెం గ్రామాల మధ్య ఉన్న నేలవంతెనపై పెద్దఎత్తున వర్షపునీరు వాగులా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలుకు కూడా తీవ్ర ఇబ్బంది ఎదురయ్యింది. చెన్నుపల్లి చెరువు నుండి అలుగు ద్వారా నీరు రావడంతో బల్లికురవ వేర్లచెరువులో ఉన్న చేపలు పైకి ఎగబాగడంతో పొలాలుపై చేపలు వచ్చాయని తెలిసి పలు గ్రామాల ప్రజలు కర్రలు తీసుకొని చేపలను పట్టుకున్నారు. కొందరైతే వలలను వేసి పెద్ద పెద్ద చేపలను పట్టుకుపోయారు. వాతావరణం చల్లబడటంతో ఎటు చూసినా నీరు కనిపించడంతో పంట భూములు కళకళ లాడుతున్నాయి. అలానే గ్రామాల్లో ఉన్న సాగునీటి చెరువులు నీటితో కళకళ లాడుతున్నాయి.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

● సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి రవికుమార్
● ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.400 కోట్ల సాయం


సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి రవికుమార్

అద్దంకి, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి):పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజక వర్గంలో పలు గ్రామాలకు చెందిన 120 మంది అనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోగా, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం చిలకలూరిపేట లో మం త్రి రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాది కాలంలోనే రా ష్ట్ర వ్యాప్తంగా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 400 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

అద్దంకి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అమవాస్య సందర్భంగా ఆదివారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో అన్నదానం చేశారు. ఆకుల సత్యనారాయణ, స్వరాజ్యలక్ష్మి కుటుంబసభ్యుల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు వాసు గురుస్వామి, పెద్దన్న గురుస్వామి, తిరుపతిరెడ్డి గురుస్వామి, అమరా శ్రీను, మంగమూరి సతీష్, మంచిళ్ల సుబ్రహ్మణ్యం, కురిచేటి వెంకటసుబ్బారావు(చిన్ని), వడ్డవల్లి పూర్ణచంద్రరావు, ఉండవల్లి శ్రీను, వేదాంత్, తవ్వా రవికుమార్, తేలుకుట్ల శ్రీకాంత్, పెదలంక హనుమంతరావు, ఉడత్తు ఆదినారాయణ, శిఖాకొల్లి కారుణ్య తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత కాల్స్‌తో సైబర్ మోసాలు

ఇంకొల్లు, సెప్టెంబరు 21,(ఆంధ్రజ్యోతి) : అపరిచిత కాల్స్‌కు స్పందించి, సైబర్ మోసాలకు లోనవద్దని ఇంకొల్లు ఎస్సై సురేష్ అన్నారు. ఇటీవల పెరిగిన సైబర్ మోసాలపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఓ వీడియో ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు. తెలియని నంబర్ల నుంచి కానీ, తెలియని వ్యక్తుల నుండి వాట్సాప్‌కాల్స్ ద్వారా వచ్చే బెదిరింపులకు భయపడవద్దన్నారు. వారి మాయమాటల్లో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మీ ఆధార్ నంబరుకానీ, బ్యాంకుఖాతా వివరాలు, ఓటీపీ నంబర్లు ఎవరికీ తెలియజేయకూడదన్నారు. మీకు అనుమానిత నంబర్ల నుంచి కాల్స్ వస్తే 1903 నంబరుకు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులై పక్కవారిని కూడా చైతన్య పరచాలన్నారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన కంటైనర్


జాతీయరహదారిపై డివైడర్ పైకి దూసుకెళ్లిన కంటైనర్

పంగులూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో కంటైనర్ డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఈ ఘటన ఆదివారం మండలంలోని జాగర్లమూడివారిపాలెంవద్ద 16వ నెంబరు జాతీయరహదారిపై చోటుచేసుకుంది. బోయపాలెం నుంచి పొగాకు లోడుతో చెన్నై బయలుదేరిన కంటైనర్ జేవీ.పాలెం ఫ్లైఓవర్ సమీపంలో అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. కంటైనర్ పూర్తిగా అవతలిరోడ్డుపైకి వెళ్ళకుండా డివైడర్‌పై నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో మార్టూరుకు చెందిన కంటైనర్‌డ్రైవర్ సత్తివేలుకు స్వల్ప గాయాలుకాగా హైవే అంబులెన్స్ సిబ్బంది అతనిని చికిత్స నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సిబ్బంది చర్యలు చేపట్టారు.

గురజాడ సాహిత్యం అతిమధురం


నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు

చీరాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : సాహిత్య చరిత్రలో గురుజాడ రచనలు అతిమధురమని లైబ్రేరియన్ అంగలకుర్తి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానికశాఖ గ్రంథాలయంలో గురజాడ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డా.బీరం సుందరరావు, శ్రీరామ్ కోటేశ్వరరావు, బత్తుల పాపారావు, ప్రసాద్, తిరుపతమ్మ పాల్గొన్నారు.